సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం 10 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 192
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## నమిబియా పర్యటనలో మోడీ

### ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ,జూలై9(సాక్ష్యం): నమిబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమిబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోడీకి

మిగతా 2 లో..



## ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

### హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు అరెస్ట్

ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.

స్పోర్ట్స్ పేజీలో



# నిలబడి కొట్లాడుతం

## ప్రజల హక్కులను తాకట్టు పెట్టం

- నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా!?
- నీటి వాటాలపై మీరేం చేశారో.. మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే.. మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

హైదరాబాద్,జూలై9(సాక్ష్యం): తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని..

మిగతా 3 లో..

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

హైదరాబాద్,జూలై9(సాక్ష్యం): గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉ ంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్

మిగతా 3 లో..



# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

## మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంట్‌బులిటీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూలై9(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉ ంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉ పయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉ ండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉ ద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# స్వచ్ఛందంగా బంద్

- దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్
- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- సింగరేణిలో సమ్మెకు దిగిన కార్మికులు

న్యూఢిల్లీ,జూలై9(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం,

మిగతా 2 లో..



## ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన

### యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం

న్యూఢిల్లీ,జూలై9(సాక్ష్యం): యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం

మిగతా 2 లో..

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

- క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
- జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం
- యెమెన్ జాతీయుడి హత్య కేసు..

న్యూఢిల్లీ,జూలై9(సాక్ష్యం): యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ

మిగతా 2 లో..

## నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్,జూలై9(సాక్ష్యం): తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉ ద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే

మిగతా 2 లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది

- పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం
- బీజేపీ మహిళానేత మాధవీలత



హైదరాబాద్,జూలై9(సాక్ష్యం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగాఉ న్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణమైనా కట్టుబడి పనిచేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా

మిగతా 3 లో..

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

### వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు

### 9మంది మృతి.. పలువురికి గాయాలు



అహ్మదాబాద్,జూలై9(సాక్ష్యం): గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉ న్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

## నమీబియా పర్యటనలో మోడీ

మొదటిపేజీ తరువాయి..



అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## స్వచ్ఛందంగా బంద్



మొదటిపేజీ తరువాయి..

కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉ ద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు. నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యల్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి పరిధిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గనుల్లో స్వచ్ఛందంగా విధులు బహిష్కరించారు. మందమర్రిలోనూ సింగరేణి కార్మికులు విధులకు వెళ్లలేదు. కేకే-5 గనిపై ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికలు సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మక చట్టాలను బలోపేత చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో సంస్థకు రూ.76 కోట్ల నష్టం వాటిల్లిందని సమాచారం. సింగరేణి సమ్మె కారణంగా గనుల్లో ఉత్పత్తి నిలిచి పోయింది.

## ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన


మొదటిపేజీ తరువాయి..

పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

మొదటిపేజీ తరువాయి..

విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్థించింది.



చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే



సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కడుఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

## నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

మొదటిపేజీ తరువాయి..

నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు .కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి



వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉ న్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## ఏసీబీ వలలో మహిళా అధికారి

హైదరాబాద్,జూలై9(సాక్ష్యం): రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉ ండటం గమనార్హం.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- దుద్దెడ (06611)
చిరునామా-ఇం.నం. 4-15 రాజీవ్ గాంధీ మార్గ్ దుద్దెడ, కొండపాక, సిద్దిపేట్-502277 Email: Ubin0806617@Unionbankofindia.Bank

[రూల్ - 8 (1)] స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం)

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్** యొక్క దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **04-04-2025న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు:

**రుణగ్రహీత: శ్రీమతి శ్రీ లత శివ్వ W/o. శివ కుమార్,** ఇంటి నం.1-1-378/1, వైశ్య భవన్ వీధి, సిద్దిపేట-502103, తెలంగాణ. **2.(సహ-దరఖాస్తుదారు): శ్రీ శివ కుమార్ శివ్వ,** ఇంటి నం.1-1-378/1, వైశ్య భవన్ వీధి, సిద్దిపేట-502103, తెలంగాణ. **3.కో-ఆబ్లిగెంట్:** శ్రీ రాములు కూర **S/o.** నర్సయ్య, చిరునామా: 19-169/28, ఫ్లాట్ నం. 308, 2వ అంతస్తు SS రెసిడెన్సీ, సిద్దిపేట-502103. మొబైల్ నంబర్: 9291801013.

నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 17,03,642.83/- (రూపాయలు పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల నలభై రెండు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే) + వడ్డీ +** ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలి.
రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, జూలై 04, 2025న సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని నిబంధన 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారునికి మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్ నుండి రూ. 17,03,642.83/- (రూపాయలు పదిహేడు లక్షలు మూడు వేల ఆరు వందల నలభై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ + దానిపై** ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు మొత్తానికి లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** సిద్దిపేట జిల్లా, జగదేవూరు మండలం, తీగల్‌నర్సాపూర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్, మెదక్, సంగారెడ్డిలోని జిల్లా రిజిస్ట్రార్ వద్ద సర్వే నం. 273/7, ప్లాట్ నం. 3, విస్తీర్ణం 280 చదరపు గజాలు 234.10 చదరపు మీటర్లు మొత్తం భూభాగం **సరిహద్దులు:** ఉత్తరం: శివ్వ శివకుమార్ ప్లాట్‌కు 6 అడుగుల కామన్ పాసేజ్ వే, దక్షిణం: దరిపల్లి అంబయ్యకు 6 అడుగుల కామన్ పాసేజ్ వే, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పడమర: శివ్వ శివకుమార్ ప్లాట్.

**తేది: 04.07.2025** **అధీకృత అధికారి**
**ప్రదేశం: దుద్దెడ బ్రాంచ్** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- దుద్దెడ (06611)
చిరునామా-ఇం.నం. 4-15 రాజీవ్ గాంధీ మార్గ్ దుద్దెడ, కొండపాక, సిద్దిపేట్-502277 Email: Ubin0806617@Unionbankofindia.Bank

[రూల్ - 8 (1)]
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్ యొక్క దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **04-04-2025న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు:

**రుణగ్రహీత:** శ్రీ **శివ కుమార్ శివ్వ S/o శంకరయ్య,** ఇంటి నంబర్ 19-169/25, ఫ్లాట్ నంబర్ 305, 2వ అంతస్తు శ్రీసాయి రెసిడెన్సీ, శ్రీనివాసనగర్, సిద్దిపేట -502103. **2. (సహ-దరఖాస్తుదారు): శ్రీమతి శ్రీలత శివ,** ఫ్లాట్ నం. 305, ఇంటి నం. 19-169/25, 2వ అంతస్తు శ్రీ సాయి రెసిడెన్సీ, శ్రీనివాస్‌నగర్, సిద్దిపేట- 502103. 3. **కో-ఆబ్లిగెంట్: శ్రీ సదానందం యెర్రా,** వ్యాపార చిరునామా: జగదీశ్వరి కిరాణా మరియు జనరల్ స్టోర్స్, సుభాష్ రోడ్, సిద్దిపేట ప్రస్తుత చిరునామా: ఫ్లాట్ నం. 505, 4వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, సిద్దిపేట, శాశ్వత చిరునామా: హెచ్. నం. 8-1-159, షేర్‌పురా, సిద్దిపేట-502103.

నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 37,22,721.98 (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఇరవై ఒకటి మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలి.
రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, జూలై 04, 2025న సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని నిబంధన 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు/ హామీదారులు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్ నుండి రూ.37,22,721.98 (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఇరవై ఒకటి తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు** నోటీసుకు లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** సిద్దిపేట జిల్లా, జగదేవూరు మండలం, తీగల్‌నర్సాపూర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్, మెదక్, సంగారెడ్డిలోని జిల్లా రిజిస్ట్రార్ వద్ద సర్వే నెం. 273/7, ప్లాట్ నెం. 2, విస్తీర్ణం 433.55 చదరపు గజాలు 362.50 చదరపు మీటర్లు మొత్తం భూభాగం. **సరిహద్దులు:** ఉత్తరం: కూర రాములు మరియు కూర రమాదేవి ప్లాట్, దక్షిణం: దరిపల్లి అంబయ్య ప్లాట్ నెం. 1, తూర్పు: శివ్వ శ్రీలత ప్లాట్ మరియు 6 అడుగుల మార్గం, పశ్చిమం: కందుల బాలరాజు మరియు ఇతరుల భూమి.

**తేది: 04.07.2025** **అధీకృత అధికారి**
**ప్రదేశం: దుద్దెడ బ్రాంచ్** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- దుద్దెడ (05241)
మెదక్ రోడ్, సిద్దిపేట్ జిల్లా-502103, తెలంగాణ
Email: ubin0805246@unionbankofindia.bank

[రూల్ - 8 (1)] స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట ప్రధాన శాఖ యొక్క దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **24-04-2025న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు:

**రుణగ్రహీత: శ్రీ ప్రసాద్ నందల** S/0 **బాలచంద్రం,** చిరునామా: డి నం. 10-1-280, మంగమ్మ తోట, సిద్దిపేట ం 502103. మొబైల్ నంబర్: 9866114594. **కో-ఆబ్లిగెంట్(లు): శ్రీమతి నందల కళ్యాణి ప్రసాద్,** చిరునామా: డి నం. 10-1-280, మంగమ్మ తోట, సిద్దిపేటు 502103.

నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 18,90,146.68/- (పద్దెనిమిది లక్షల తొంభై వేల నూట నలభై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది మాత్రమే పైసలు)** + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలి.
రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని చట్టంలోని సెక్షన్ 13(4) కింద రూల్ 8తో చదవబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట ప్రధాన శాఖకు **రూ. 18,90,146.68/- (పద్దెనిమిది లక్షల తొంభై వేల నూట నలభై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసుకు లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: సిద్దిపేట, పాత జి.పి. ప్రశాంతినగర్‌లో సర్వే నెం: 1346, ప్లాట్ నెం. 1,2,57 మరియు 58లోని స్థిరాస్తి మొత్తం విస్తీర్ణం 746.84 చదరపు గజాలు 624.43 చదరపు మీటర్లు VLR హైట్స్, అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు ఫ్లాట్ నెం. 102 డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నం. కొత్తది (కేటాయించబడలేదు), విభజించబడని వాటా విస్తరణ 46 చదరపు గజాలు 38.46 చదరపు మీటర్లు, RCC ప్లింత్ ఏరియా 1035 చదరపు అడుగుల మొత్తం భాగం **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: కారిడార్ 6 అడుగుల 6 అంగుళాలు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: లిఫ్ట్ & డక్ట్ 6 అడుగుల 6 అంగుళాలు & ఫ్లాట్ నెం. 101, దక్షిణం: మెట్లు & డక్ట్ 6 అడుగుల 6 అంగుళాలు & ఫ్లాట్ నం 103. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు: ఇతరుల బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ నం 2 (పశ్చిమ వైపు) & ప్లాట్ నం 56 (తూర్పు వైపు), ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: 30 అడుగుల రోడ్డు.

**తేది: 05.07.2025** **అధీకృత అధికారి**
**ప్రదేశం: సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- దుద్దెడ (06611)
చిరునామా-ఇం.నం. 4-15 రాజీవ్ గాంధీ మార్గ్ దుద్దెడ, కొండపాక, సిద్దిపేట్-502277 Email: Ubin0806617@Unionbankofindia.Bank

[రూల్ - 8 (1)]
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్ యొక్క దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **02-05-2025న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు:

**రుణగ్రహీత: శ్రీమతి సులోచన దరిపల్లి** W/0 **అంబయ్య,** ఇంటి నెం 1-1-150/బి, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్, సిద్దిపేట-502103, మోబ్: 9866548466. **2.(సహ-దరఖాస్తుదారు) శ్రీ అంబయ్య దరిపల్లి** S/0 **బాలమల్లు,** ఇంటి నెం 1-1-150/బి, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్, సిద్దిపేట-502103. 3. **కో-ఆబ్లిగెంట్: శ్రీ కృష్ణమూర్తి జిల్లా, వెంకట రమణ శానిటరీ,** విక్టరీ కేఫ్ దగ్గర, ఇంటి నంబర్ 1-2-34, పారిపల్లి వీధి, సిద్దిపేట-502103. మొబైల్: 9848224722.
నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి **రూ. 31,73,551.37/- (రూపాయలు ముప్పై ఒకటి లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల యాభై ఒకటి ముప్పై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలి.**

రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, 4 జులై 2025 తేదీన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని 8వ నియమంతో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు/ హామీదారులు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దెడ బ్రాంచ్ నుండి రూ. 31,73,551.37/- (రూపాయలు ముప్పై ఒకటి లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల యాభై ఒకటి ముప్పై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ + దానిపై ఏవైనా ఇతర ఛార్జీలకు** లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** సిద్దిపేట జిల్లా, జగదేవూరు మండలం, తీగల్‌నర్సాపూర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్, సంగారెడ్డిలోని జిల్లా రిజిస్ట్రార్ మెదక్ వద్ద సర్వే నెం. 273/7, ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 280 చదరపు గజాలు 234.10 చదరపు మీటర్లు సమానం స్థిరాస్తి యొక్క అన్ని భాగం, **సరిహద్దులు:** ఉత్తరం: దరిపల్లి అంబయ్య ప్లాట్‌కు 6 అడుగుల కామన్ పాసేజ్‌వే, దక్షిణం: దరిపల్లి సులోచన ప్లాట్, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: దరిపల్లి అంబయ్య ప్లాట్.

**తేది: 04.07.2025** **అధీకృత అధికారి**
**ప్రదేశం: దుద్దెడ బ్రాంచ్** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# నిలబడి కొట్లాడుతం

మొదటిపేజీ తరువాయి..

ఎవరి గౌరవానికి భంగం కలగకుండా మాసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మా కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే



మర్రీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్షమ్యులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుంచి మేము దూరం. గంజాయి బ్యాచ్ లను అణచివేశాం మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే కేసీఆర్.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు-ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టిండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాలు తీసుకుని పోతాం అంటున్నారు. మా నల్లగొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మాకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాక వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మాకు వరద కనిపిస్తుంది. మాకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోదీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోండి. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా పూర్వం మాకు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్‌తో కలిసి తెలంగాణకు మరణశాసనం



మొదటిపేజీ తరువాయి..

ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్ల తరలింపు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాదుకు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, భీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. అల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రిబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు ప్రణాళికలు వచ్చాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటుం-దని. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ - టె-ండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెల్లడం సరికాదన్నారు. సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు.

బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు- వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.

## నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

### మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

హైదరాబాద్,జూలై9(సాక్ష్యం): భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

## కడపునొప్పితో యువకుడి ఆత్మహత్య

ఆదిలాబాద్,జూలై9(సాక్ష్యం): దండేపల్లి మండలం వందూరుగూడ గ్రామానికి చెందిన యువకుడు కోవ మహేందర్ (19) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోవ మహేందర్ కూలి పని చేసుకుంటూ మద్యానికి అలవాటు పడ్డాడు. గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య చికిత్సలు చేయించుకొని మందులు వాడుతున్నాడు. ఈ నెల 5న కడుపు నొప్పి అధికం కావడంతో మందులు తీసుకువస్తానని దండేపల్లికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో దండేపల్లికి సమీపంలోగల వాగు వద్ద గడ్డి మందు తాగి స్నేహితునికి ఫోన్ చేశాడు. విషయంను కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు కోవ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు

చెన్నై,జూలై9(సాక్ష్యం): డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.


**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నం.4, 3వ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007
బ్రాంచ్ ఆఫీస్: అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డి.నం: 11-28, షాప్-17, 18, 19, 20 సిద్దప్ప రోడ్, బృందావన్ కాలనీ, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు రిజర్వ్ ధర (దయచేసి క్రింద పట్టిక చూడండి)కు కొనుగోలు చేయడానికి ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు . ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కొండూరు సునీల్ (రుణగ్రహీత) కొండూరు అనురాధ (సహ-రుణగ్రహీత) వాసవి పైప్స్ (సహ-రుణగ్రహీత) Lan No. LHVJW00001423715 | డి.నం. 42-55-13, ఆర్ఎస్ నం. 17పి, సబ్ డివిజన్ ఆర్ఎస్ నం. 17/1, న్యూ Asst నం.1073056544, గంగానమ్మ టెంపుల్ దగ్గర, అజిత్‌సింఘ్‌నగర్, విజయవాడ 17/1" విజయవాడ ఆంధ్రప్రదేశ్-520015 | రూ. 55,16, 008.00/- జులై 08, 2025 | రూ. 42,00, 000/- / రూ. 4,20, 000/- | జులై 21, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 28, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 25, 2025 సా॥ 04:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2. | పిల్లిన్ కన్నన్ అశోక్ కుమార్ (రుణగ్రహీత) రుబిని కన్నన్ (సహ-రుణగ్రహీత) Lan No. LHSEC00001543914 | ఇం.నం. 19-1-300 & 19-1-301, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, చతక్నిపుర, దూద్‌బౌలి, హైదరాబాద్, తెలంగాణ | రూ. 39,44, 658.00/- జులై 08, 2025 | రూ. 18,00, 000/- / రూ. 1,80, 000/- | జులై 21, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 28, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 25, 2025 సా॥ 04:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జులై 25, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జులై 25, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జులై 10, 2025
ప్రదేశం : హైదరాబాద్, విజయవాడ

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



Union Bank

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-సిద్దిపేట మెయిన్ (05241),**
మెదక్ రోడ్డు, సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ
ఇ-మెయిల్: ubin0805246@unionbankofindia.bank

**(రూల్ -8(1)) స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 24.04.2025** ప్రకారము

**రుణగ్రహీత: శ్రీమతి చేప్యాల పెంటమ్మ భర్త సుదర్శనం,** చిరునామా: ఇం.నెం. 3-52, ఇందిరా నగర్, ప్రశాంత్ నగర్, సిద్దిపేట-502103, మొబైల్ నెం. 9000578213. **సహ-దరఖాస్తుదారు: శ్రీ రఘు కుమార్ చేప్యాల తండ్రి సుదర్శనం,** చిరునామా: ఇం.నెం. 3-52, ఇందిరా నగర్, ప్రశాంత్ నగర్, సిద్దిపేట-502103.
వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 9,16,620.17 (రూపాయలు తొమ్మిది లక్షల పదహారు వేల ఆరు వందల ఇరవై మరియు పైసలు పదిహేడు మాత్రమే)** + వడ్డీ + అన్ని ఇతర చార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **05 జులై, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 9,16,620.17 (రూపాయలు తొమ్మిది లక్షల పదహారు వేల ఆరు వందల ఇరవై మరియు పైసలు పదిహేడు మాత్రమే)**+ వడ్డీ + అన్ని ఇతర చార్జీల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** సంగారెడ్డి వద్ద సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట, సిద్దిపేట, ఇందిరా నగర్, పాత జి.పి. ప్రశాంతి నగర్, సర్వే నెం. 1907 లో మొత్తం భూమి విస్తీర్ణం 55.50 చ॥గలు దానికి సమానమైన 46.40 చ॥మీ॥లు గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 499.50 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 499.50 చ॥మీ॥లు గా గల ఇం.నెం. 3-95 యావదాస్తి. డాక్యుమెంట్ నెం. 5249/16, ఎస్ఆర్ఓ సిద్దిపేట అర్బన్. **సరిహద్దులు:** తూర్పు: రోడ్డు, పడమర: వెంకటేశం, ఉత్తరం: బాల సిద్దయ్య, దక్షిణం: రోడ్డు.

**తేది: 05.07.2025** — అధీకృత అధికారి
**ప్రదేశం: సిద్దిపేట మెయిన్ బ్రాంచ్** — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



Union Bank

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-చేర్యాల (20491),**
చిరునామా: సర్వే నెం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223,
సిద్దిపేట జిల్లా. ఇ-మెయిల్: ubin0820491@unionbankofindia.bank

**(రూల్ -8(1))**
**స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 24.04.2025** ప్రకారము

**రుణగ్రహీత: శ్రీ రాజు ఒగ్గు తండ్రి గౌరయ్య,** చిరునామా: ఇం.నెం. 1-3/ఇ, చేర్యాల, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా, మొబైల్ నెం. 9866577469. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి రజిత ఒగ్గు,** చిరునామా: ఇం.నెం. 1-3/ఇ, చేర్యాల, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా, మొబైల్ నెం. 9866577469.

వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 8,83,629.96 (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే)** + వడ్డీ + అన్ని ఇతర చార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **08 జులై, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 8,83,629.96 (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే)** + వడ్డీ + అన్ని ఇతర చార్జీల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** జాయింట్ సబ్ జిల్లా 3 చేర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ క్రింద వరంగల్ జిల్లా, చేర్యాల మం॥, చేర్యాల జి.పి, చేర్యాల గ్రా॥ వద్ద సర్వే నెం. 1376/బిలో 484.00 చ॥గ॥ల విస్తీర్ణములో గల ఇం.నెం. 1-2/ఇ యావదాస్తి. సరిహద్దులు-ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 345 చ॥అ॥ల భవనము, ఎస్‌బిహెచ్ చేర్యాల రిసిప్ట్ నెం. 18797, రూ. 6620/-, తేది: 07.01.2015. **సరిహద్దులు:** తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: యజమాని యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: యజమాని యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: యజమాని యొక్క ఖాళీ ప్రదేశం.

**తేది: 08.07.2025** — అధీకృత అధికారి
**ప్రదేశం: చేర్యాల బ్రాంచ్** — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



Union Bank

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-దుద్దేడ (06611),**
చిరునామా: ఇం.నెం. 4-15, రాజీవ్ గాంధీ మార్గ్, దుద్దేడ, కొండపాక, సిద్దిపేట-502277. ఇ-మెయిల్: ubin0806617@unionbankofindia.bank

**(రూల్ -8(1))స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దేడ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 02.05.2025** ప్రకారము

**రుణగ్రహీత: శ్రీ అంబయ్య దారిపల్లి,** ఇం.నెం. 1-1-150/బి, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు, సిద్దిపేట-502103, మొబైల్ నెం. 9866548466. **2. (సహ-దరఖాస్తుదారు): కుమారి లోహిత దారిపల్లి తండ్రి డి అంబయ్య,** ఇం.నెం. 1-1-150/బి, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు, సిద్దిపేట-502103, మొబైల్ నెం. 9866548466. **3. సహ-దరఖాస్తుదారు: శ్రీమతి సులోచన దారిపల్లి భర్త అంబయ్య,** ఇం.నెం. 1-1-150/బి, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు, సిద్దిపేట-502103, మొబైల్ నెం. 9866548466.
వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 41,58,914.85 (రూపాయలు నలభై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల పధ్నాలుగు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే)** + వడ్డీ + అన్ని ఇతర చార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **04 జులై, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుద్దేడ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 41,58,914.85 (రూపాయలు నలభై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల పధ్నాలుగు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే)** + వడ్డీ + అన్ని ఇతర చార్జీల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** 1) సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రార్ మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గజ్వేల్, సిద్దిపేట జిల్లా, జగదేవ్‌పూర్ మం, తీగుల్‌నర్సాపూర్ వద్ద సర్వే నెం. 273/7, ప్లాట్ నెం. 1లో 441.40 చ॥గ॥లు దానికి సమానమైన 369.05 చ॥మీ॥ల విస్తీర్ణము యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: శివ్వ శివకుమార్ యొక్క ప్లాట్ నెం. 2, దక్షిణం: దారిపల్లి సులోచన యొక్క ప్లాటు, తూర్పు: దారిపల్లి సులోచన యొక్క ప్లాటు మరియు 6 అడుగుల దారి, పడమర: కాదుల బాలరాజు మరియు ఇతరుల యొక్క భూమి. 2) జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట (అర్బన్), సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మం, సిద్దిపేట మున్సిపాలిటీ, పాత జి.పి ప్రశాంత్ నగర్ వద్ద సర్వే నెం. 1219, 32 చ॥గ॥ల దానికి సమానమైన 26.75 చ॥మీ॥ల అవిభాజ్యవాటా గల శ్రీ సాయి రెసిడెన్సీ (ఎస్.ఎస్. రెసిడెన్సీ) నందు 1000 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగి 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 405లో గల రెండు బెడ్ రూముల ఫ్లాట్ యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, 2, దక్షిణం: 4 అడుగుల డక్ట్ & ఫ్లాట్ నెం. 406, తూర్పు: 7 అడుగుల కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.

**తేది: 04.07.2025** — అధీకృత అధికారి
**ప్రదేశం: దుద్దేడ బ్రాంచ్** — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



केनरा बैंक Canara Bank (A Government of India Undertaking)

**అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ (ఏఆర్ఎం)II బ్రాంచ్**
2వ అంతస్తు, సర్కిల్ ఆఫీస్, స్పెన్సర్ టవర్స్, నం.86, ఎం జి రోడ్, బెంగళూరు-560001
Email: cb6298@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకానికి నోటీసు

సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు)లకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కన్న రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాన్ని రికవరీ చేయడానికి కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ II బెంగళూరు యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన సెక్యూర్డ్ క్రెడిటార్లకు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని 14.08.2025న మధ్యాహ్నం 1.00 గం॥ నుండి మ॥ 3.00 గం॥ల వరకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుంది. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ **డిపాజిట్ క్రింద వివరించడం జరిగింది.**

| రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు | అమ్మకపు నోటీసు ప్రకారం మొత్తం లయబిలిటీలు | స్థిరాస్తి వివరణ | వేలం తేదీ & సమయం | రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) తేదీ | 1) బిడ్ యొక్క ఇంక్రిమెంటల్ విలువ 2) A/c. No. & IFSC |
|---|---|---|---|---|---|
| **శ్రీ బోడేపూడి వెంకటరమణ** S/o. బోడేపూడి కైలాస రావు, డి నం.7-16-272/1-17, 7/5, శ్రీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. (2) **శ్రీమతి దారపనేని శైలజ,** W/o బోడేపూడి వెంకటరామన్, డి నెం. 7-16-272/1-17, 7/5 శ్రీనగర్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522002. | **రూ. 3,75,70,204.38** (రూపాయలు మూడు కోట్లు డెబ్బై ఐదు లక్షల డెబ్బై వేల రెండు వందల నాలుగు మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే/-) 07.07.2025 నాటికి మరియు దానిపై మరిన్ని వడ్డీ మరియు ఇతర ఖర్చులు శ్రీ బోడేపూడి వెంకటరమణ. | ఎస్. మేడహళ్లి గ్రామం, సర్జాపుర హెూబ్లి, అనేకల్ తాలూకా బెంగళూరు-562125 వద్ద రెసిడెన్షియల్ విల్లా విల్లా నెం. C-5, 'అనంత్య విల్లాస్' సైట్ నెం. 119/2 సూపర్ బిల్డప్ ఏరియా 5121.726 చదరపు అడుగులు | **14.08.2025 from 01.00 p.m. to 3.00 p.m.** | రిజర్వ్ ధర 4,00,00,000/- **EMD :** Rs. 40,00,000/- **EMD తేదీ :** on or before **13.08.2025** | మల్టిపుల్స్ ఆఫ్ Rs. 1,00,000/- A/c. No. 209272434 IFSC : CNRB0006298 ఎన్‌కంబ్రెన్స్(లు): బ్యాంకుకు తెలియవు |

**ఇతర నిబంధనలు మరియు షరతులు :**
ఎ. వేలం/బిడ్డింగ్ https://baanknet.com/ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము.
బి. అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చు.
సి. ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు.
డి. రిజర్వ్ ధరలో 10% EMD మొత్తాన్ని M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా జమ చేయవచ్చు.
అందులో చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా EMDని జమ చేయాలి.
ఇ. EMD మొత్తాన్ని చెల్లించిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్లు కింది పత్రాలు/వివరాల కాపీని 13.08.2025న లేదా అంతకు ముందు కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్ II బెంగళూరుకు సమర్పించాలి. i) EMDని M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క E-Wallet లో జమ చేయాలి లేదా అందులోని చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా EMD ని RTGS/NEFT ద్వారా చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో జమ చేయాలి. ii) పాన్ కార్డ్, ID ప్రూఫ్ మరియు చిరునామా రుజువు యొక్క ఫోటోకాపీలు. అయితే, విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో 25% బ్యాలెన్స్ మొత్తాన్ని చెల్లించే సమయంలో ఈ పత్రాలను అసలు రూపంలో బ్యాంకుకు సమర్పించాలి. iii) బిడ్ ఫారమ్‌ను సమర్పించాలి.
ఎఫ్. ఉద్దేశించిన బిడ్డర్లు https://baanknet.com/ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి మరియు వారి యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందాలి. కాబోయే బిడ్డర్ ఇ- వేలంపై ఆన్‌లైన్ శిక్షణను సర్వీస్ ప్రొవైడర్, M/s. PSB Alliance (BAANKNET) - e- మెయిల్: support.baanknet@psballiance.com నుండి పొందవచ్చు,
జి. విజయవంతం కాని బిడ్డర్ జమ చేసిన EMD వారికి తిరిగి చెల్లించబడుతుంది. EMDలో వడ్డీ ఏదీ ఉండదు.
హెచ్. పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను రూ. 1,00,000/- గుణకారంలో మెరుగుపరచుకోవాలి. 'ఆన్‌లైన్' వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ధృవీకరణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది.
ఐ. విజయవంతమైన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా అతన్ని/ఆమెను ప్రకటించిన వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఈఎండీతో సహా) డిపాజిట్ చేయాలి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకాన్ని నిర్ధారించిన తేదీ నుండి 15 రోజుల లోపల బ్యాలెన్స్ చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించడంలో విఫలమైతే, అతను చేసిన డిపాజిట్‌ను అధీకృత అధికారి జప్తు చేసుకుంటారు. ఎటువంటి నోటీసు లేకుండా అధికారి మరియు ఆస్తిని వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచాలి.
జె. రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయం, విజయవంతమైన వ్యక్తి బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై వర్తించే రేటుకు TDS తగ్గించి TDS సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును బ్యాంకుకు సమర్పించాలి.
కె. కన్వేయన్స్, స్టాంప్ డ్యూటీ/ GST/ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పన్ను బకాయిలు, ఇతర ఛార్జీలు, బకాయిలు మొదలైన వాటికి సంబంధించిన అన్ని ఛార్జీలు, వర్తించే విధంగా విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి.
ఎల్. E-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను ఎటువంటి కారణం చూపకుండా వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది.
ఎం. ఇంటర్నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగి ఉంటే, వారు సంబంధిత సర్కిల్ కార్యాలయం లేదా కెనరా బ్యాంక్ ARM II ని సంప్రదించవచ్చు, వారు సౌకర్యాల కేంద్రంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తారు.
ఎన్. బిడ్డర్ టైటిల్, పరిధి, ప్రాంత బకాయిలు మొదలైన వాటికి సంబంధించి ఆస్తి యొక్క తగిన శ్రద్ధ మరియు భౌతిక ధృవీకరణ చేయాలి. బిడ్ సమర్పించిన తర్వాత ఎటువంటి క్లెయిమ్‌ను బ్యాంకు స్వీకరించదు.
**మరిన్ని వివరాల కోసం అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్-xx ని సంప్రదించండి- (9113092975, 8921102717, 9201460154, 9483544116, 8709675503 మరియు 080-25310181)**
**e-mail id - cb6298@canarabank.com లేదా సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance (BAANKNET) - e-mail: support.BAANKNET@psballiance.com**

**ప్రత్యేక సూచన/జాగ్రత్త**
బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయకూడదు. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన ఏవైనా అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించి వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

తేది: 08.07.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బెంగళూరు — కెనరా బ్యాంక్

# హక్కుల సాధనకు జర్నలిస్టుల ఐక్య పోరాటాలు

- -వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి
- -మీడియా రంగంలో పెట్టుబడిదారుల ప్రవేశం ప్రమాదకరం
- -జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి
- -టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

హైదరాబాద్, జులై 09: హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల రద్దుకు నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యుజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం అమల్లో ఉందనీ, దానిని రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మీడియా సంస్థల్లో జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,మీడియా రంగంలో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించి తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదని, యాజమాన్యాలు వెట్టిచాకిరికి గురిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యుజే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు పి. ఆనందం, బి రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్రశేఖర్, సలీమా, గండ్ర నవీన్, హెచ్ యుజే కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టు సంఘాలకు కార్మిక సంఘాల ధన్యవాదాలు

కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్,హెచ్ యుజే జర్నలిస్టు సంఘాలకు పలు కార్మిక సంఘాలు ధన్యవాదాలు తెలిపాయి.సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, ఎంఎస్ నాయకులు రెబ్బ రామారావు లతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మిక చట్టాలతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను సైతం కేంద్రం రద్దు చేస్తోందనీ, దీనిని సంఘటితంగా ఎదుర్కోవాలని కార్మిక నేతలు అన్నారు.







## ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

### పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇప్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 09( సాక్ష్యం న్యూస్ ): నల్గొండ మండలం, ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్





ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తాగునీటికి ఇబ్బంది ఉందని తెలిసి కలెక్టర్ తాగునీటి సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ సైదిరెడ్డి తగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో ఉన్న మోటర్ పనిచేయడం లేదని, వేసవి సెలవుల్లో వాటర్ ట్యాప్ లు తీసుకెళ్లిపోయారని తెలుపగా, తక్షణమే మోటారుతో వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొమ్మిది, పదవ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మాథెమాటిక్స్ లో వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఎంఈఓ అరుంధతి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ డిమాండ్


మిర్యాలగూడ, జూలై 09(సాక్ష్యం న్యూస్) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీ పార్క్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన




కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగంలో అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు వాటిని ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు మధ్యాహ్న భోజనం మెనూ పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనం బిల్లులను గత డిసెంబర్ నెల నుండి ఇప్పటివరకు పూర్తిగా అందించకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులపాలై అనేక సమస్యలతో సతమౌతమవుతున్నారన్నారు తద్వారా విద్యార్థులకు నాసిరకమైన భోజనం అందిస్తున్నారన్నారు కావున తక్షణమే పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి ప్రతి నెల బిల్లులు అందేటట్టు విద్యాధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యాధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ జిల్లా కమిటీ సభ్యుడు న్యామాన్ అనిల్ మధు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ముస్తాబైన సాయిబాబా ఆలయం

కోదాడ జూలై 9 (సాక్ష్యం): కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డులోని సాయిబాబా ఆలయం గురుపౌర్ణమికి ముస్తాబైంది. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం నుంచి విశేష పూజలు, అర్చనలు జరుగుతాయని చైర్మన్ నల్లపాటి నర్సింహారావు తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.



## నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

### మిర్యాలగూడ లో కార్మికుల భారీ ర్యాలీ

మిర్యాలగూడ డివిజన్ జూలై 09 (సాక్ష్యం న్యూస్): కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక సుందరయ్య పార్క్ నుండి బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,. రవి నాయక్, బావాండ్ల పాండు, ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయీద్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్. నాగయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు చాంద్ పాషా, శివ కుమార్, టిఎన్టియుసి నాయకులు అంజి బాబు, బి ఆర్ కే వి నాయకులు డి. అంజయ్యా, హైమద్, రామయ్య, బాలస్వామి గుణగంటి రామచంద్ర, బి ఎం నాయుడు, మంద రాజు, లింగమయ్య, శ్రీను, బొందు పార్వతి, రాధాబాయి, కరీమునిస్సా బేగం తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్, జూలై 09 (సాక్ష్యం ): కేంద్ర కార్మిక సంఘాలు నేడు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, మరియు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీని జాతీయ రహదారిపై నిర్వహించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో కి వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు, సంఘాల రిజిస్ట్రేషన్లు–గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలన్నీ కార్పొరేట్లైన అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ.26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ సిపిఎం నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, గంగాదేవి సైదులు, ఏఐటియుసి, సిఐటియు నాయకులు పిల్లి శంకర్, ఎండి పాషా, బండారు నరసింహ, పంపగల శంకరయ్య, బెడద రమేష్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, దాసరి యాదయ్య, దాసరి అంజయ్య, మహేశ్వరం యాదయ్య, నందీశ్వర్, నరేష్, నరేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.







## మల్కాజిగిరి నియోజకవర్గం లోని వివిధ సమస్యల పై జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే, కాలనీవాసులు

మల్కాజిగిరి జూలై 9 (సాక్ష్యం న్యూస్): మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ సమస్యల పట్ల వివిధ కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి కరణ్ ని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. మల్కాజ్గిరి నియోజకవర్గంలోని చెరువులను సుందరీకరించాలని , సరిహద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ వేసి పరిరక్షించాలని బండ చెరువులో మురుగునీరు చేరకుండా డైవర్షన్ లైన్ ఏర్పాటుకు సహకరించాలని, హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని, అల్వాల్ లోని జొన్న బండ సర్వే నెంబర్ 22, 23 భూములు కబ్జా కాకుండా, సర్వేనెంబర్ 582, 583 లో ఉన్న భూములను



పరిరక్షణ పరిరక్షించాలని, నేరేడ్మెట్ డివిజన్ మధురానగర్ కాలనీలో ని మున్సిపల్ గ్రౌండ్ స్థలాన్ని పరిరక్షించాలని, తదితర సమస్యలను కమిషనర్ కు విన్నవించారు. సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ కోటేశ్వర్, ఈఈ నారాయణ, డి ఈ శుక్లజ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, లడ్డూ, నరేందర్ రెడ్డి, మురుగేష్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, శ్రీధర్ గౌడ్, వంశీ, హేమంత్ పటేల్, పవన్, మోసిన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వెంకటేష్ యాదవ్, సతీష్, తిరుపతిరావు, విజయ్ శేఖర్, జనార్ధన్, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రోసరీ స్టోర్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జులై 9 చిల్కానగర్ డివిజన్ లోని చిల్కానగర్ కార్పొరేటర్ కార్యాలయం పక్కన రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్





ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ప్రారంభించడం ఎంతో శుభసూచకమని బంజారాహిల్స్ ,జూబ్లీహిల్స్ లాంటి గొప్ప ప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన బిగ్ బాస్కెట్ స్టోర్ ని చిల్కానగర్ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నారంటే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి విశాలమైన రోడ్లు ఎక్కువ శాతం ఉద్యోగులు నివసించే ప్రాంతంగా చిల్కానగర్ డివిజన్ మారిందని, ప్రాంతం కూడా దిన దిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని తెలుసుకున్న పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ ల యాజమాన్యం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు, బిగ్ బాస్కెట్ యాజమాన్యం కృష్ణ, సంతోష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ**
**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**
**మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ**
**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ.672 కోట్లు విడుదల**
**ఏపి కబినేట్ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,జూలై9(సాక్ష్యం): ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం (గ్రీన్‌కోకు) దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తోంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

## వరదనీటి ఉపయోగం కోసమే పట్టిసీమ

**వృధా గోదావరి జలాల వినియోగంతో సస్యశ్యామలం**
**రాష్ట్ర ఆర్థిక స్థితిని గాడిలో పెడుతున్న సిఎం చంద్రబాబు**
**గోదావరి సంగమం వద్ద జలహారతి ఇచ్చిన మంత్రినిమ్మల**

విజయవాడ,జూలై9(సాక్ష్యం): కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంఘమం దగ్గర రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జలహారతి ఇచ్చారు. వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీలు నీరు వృథాగా సముద్రంలోకి కలసిపోతుంది.ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014-19 లో ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఏద్దేవా చేశారు అని అన్నారు. అలాంటి పట్టిసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడిందని అన్నారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా, కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ కు ఉపయోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతేడాది రాయలసీమ లో ఏ రిజర్వాయర్‌లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థంతో నీటిని నిల్వ చేయగలిగాం అని ఇది చంద్రబాబు గారి ముందు చూపు,వాటర్ మానజ్మెంట్ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 -19 లో 263 టీ-ఎంసీ ల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీ-ఎంసీ ల నీటిని తరలించాం. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం కంటే ఎక్కువ అని వివరించారు. పట్టిసీమ వల్ల నాడు టీ-డీపీ ప్రభుత్వం హయాంలో 5 ఏళ్లలో కృష్ణా డెల్టాకు గోదారి జలాలు తరలించడం ద్వారా 50 వేలకోట్ల ఆదాయం సాధించడం జరిగింది. ఇలా కేవలం 1300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మిస్తే 50 వేల కోట్ల సంపదను రాష్ట్రప్రభుత్వానికి అందించిందని స్పష్టం చేశారు. ఇలా పట్టిసీమ కృష్ణా డెల్టాకు వరప్రదాయని అన్నారు. తద్వారా రాయలసీమను సైతం కరువు కాటకాల ద్వారా కాపాడింది అని తెలిపారు. పట్టిసీమతో పాటు- రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గత టీ-డీపీ పాలనలో రాష్ట్రంలో 1040 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వీటి ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తే, గత పాలనలో 450 లిఫ్ట్ స్కీం లు మూతపడ్డాయని,ఈ లిఫ్ట్ స్కీమ్స్ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మరలా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన లిఫ్ట్ స్కీమ్స్ అన్నిటినీ బాగు చేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని , మూతపడిన ప్రతి లిఫ్ట్ స్కీమ్ ను రిపేర్ చేసుకోవడానికి -టె-ండర్లు పిలచి , ఓ అండ్ ఎం కోసం కూడా -టె-ండర్లు పిలచి రైతులకు భారం కాకుండా చర్యలు తీసుకుంటు-న్నాం అని వివరించారు. వరద ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టు-ను సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన చంద్రబాబు గారిది. ఒక ఏడాది వర్షం పడి వరదలు వచ్చినా, మరో ఏడాది వర్షాలు పడక పోయినా నిల్వ చేసుకున్న నీటిని వినియోగించుకోవాలని సూచించారన్నారు. ఈ వాటర్ మానజ్మెంట్ లో భాగంగానే పులిచింతల ప్రాజెక్ట్ లో నేటికి కూడా ఇంకా 20 టీ-ఎంసీ ల నీరు నిల్వ ఉంది, గత ఏడాది కృష్ణా నదికి వచ్చిన వరద జలాలను 45 టీ-ఎంసీ ల నీటిని నిల్వ చేసుకుని తద్వారా ఈ వేసవి సాగు, తాగు నీటి అవసరాలకు వినియోగించుకున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి పులిచింతల ప్రాజెక్ట్ లో కేవలం అర టీఎంసీ నీరు మాత్రమే నిల్వ ఉందని మంత్రి నిమ్మల అన్నారు. ???ఇక్కడే గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానానికి , కూటమి ప్రభుత్వం పాలనా విధానానికి తేడా తెలుస్తోందని అన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఏ లిఫ్ట్ స్కీమ్స్ కి గానీ, లాకులకు, షట్టర్లకు, డోర్లకు గానీ , రిపేర్లు మాట అటు-ంచి కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. ఇలా పులిచింతల గేటు- కొట్టు-కుపోయినా, గుండ్ల కమ్మ గేట్లు- కొట్టు-కుపోయినా, అన్నమయ్య డ్యాం కొట్టు-కుపోయి 20 గ్రామాలు నీట మునిగిపోయి, 42 మంది చనిపోయినా గత ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. కూటమి ప్రభుత్వం లో వీటన్నిటినీ ప్రక్షాళన చేస్తున్నాం అని, గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పిదాలు, పాపాలు అన్నీకూడా శాపాలుగా వెంటాడుతున్నాయు అని వివరించారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా గేట్ల మరమ్మతులకు నిర్వహణ పనులకు మొదటి సంవత్సరమే 700 కోట్లు- ఖర్చు చేశాం. ఐతే గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఓ అండ్ ఏం పనులకు కనీసం 100 కోట్లు- కూడా ఖర్చు చేయలేదు అని విమర్శించారు. శ్రీశైలం ప్లంజ్ పుల్ దెబ్బతింటే 14 కోట్లు- కేటాయుంచి నష్ట నివారణ కు అంచనాలు రూపొందిస్తున్నాం అని, అదేవిధంగా ఏప్రన్, ఇతర రిపేర్లకు, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు 350 కోట్లు- మంజూరు చేసాం అని స్పష్టం చేశారు. గత 25 ఏళ్లలో ఎప్పుడూ లేనివిధంగా జూలై లో మొదటి వారంలోనే శ్రీశైలం కు వరద పరవళ్లు తొక్కుతోంది. చంద్రబాబు గారు గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అని తెలిపారు. ప్రతి ఎకరాకు నీరందించాలి అని చంద్రబాబు ఆశయం అని 2014 రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత 5 ఏళ్ల పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ అని అన్నారు. అప్పుల ఉబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు , పవన్ కళ్యాణ్ తోడుగా, మోదీ అండతో గాడిలోపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని, వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక పరిస్థితిని ఐసియు లోకి తీసుకు వచ్చాం అని అన్నారు. ఐసియు నుండి మరింత చికిత్స చేసి చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా ఇరిగేషన్ శాఖ , ఆర్ అండ్ బి , పంచాయతీ రాజ్ శాఖ, ఇలా అన్ని శాకలను, పోలవరం , అమరావతి నిర్మాణాలను చేస్తూ, ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందిస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నాం అన్నారు. గత ఎన్నికల్లో ఓటమి నిండి గుణపాఠాలు నేర్చుకోకుండా మళ్లీ రపా రపా నరుకుతాం అంటూ రోడ్లమీదకు వస్తున్నారు. ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యంలో ఉండటానికి అర్హులా అని ప్రజలు ఆలోచన చేయాలి అని అన్నారు.




## నరసాపురం-అరుణాచలం మధ్యప్రత్యేక ట్రైన్

భీమవరం,జూలై9(సాక్ష్యం): నరసాపురం - తిరువణ్ణామలై (అరుణాచలం) స్పెషల్ -ట్రైన్ సర్వీసు ద్వారా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా వాసులకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. బుధవారం నరసాపురం రైల్వే స్టేషన్‌లో నరసాపురం, తిరువణ్ణామలై స్పెషల్ ట్రైన్‌ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇందులో ఆయన భీమవరం వరకు ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరుణాచలం వెళ్ళి ఒక్కసారైనా గిరి ప్రదక్షిణ చేసుకోవాలని యావత్ హిందూ భక్తుల కోరిక అని తెలిపారు. అలాగే ఈ రైలు ద్వారా తిరుపతి, అరుణాచలం వెళ్లి దేవుడిని దర్శనం చేసుకునే అవకాశం ప్రయాణికులకు కలుగుతుందన్నారు. మూడు నెలలు పాటు- ఈ సర్వీసును స్పెషల్ -ట్రైన్‌గా నడిపేందుకు అధికారులు ఒప్పుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో వారానికి మూడు రోజులు సర్వీసు నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.


यूको बैंक UCO BANK
(Honours your trust)
జోనల్ కార్యాలయం: 8-2-624, ఓఎల్ డిపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

**లాకరు బలవంతముగా తెరుచుటకు నోటీసు**

క్రింద తెలిపిన లాకర్ హోల్డర్లు పదే పదే గుర్తు చేసినప్పటికీ గడువు ముగిసిన లాకర్ అద్దె చెల్లించలేదు. బకాయి ఉన్న లాకర్ అద్దె మొత్తాన్ని వెంటనే చెల్లించి, 08.08.2025న లేదా అంతకు ముందు సంబంధిత శాఖ నుండి నో డ్యూస్ సర్టిఫికేట్‌ను తీసుకోవాలని మేము ఈ తుది నోటీసు ఇవ్వడమైనది. లేకపోతే బ్యాంక్ లాకర్‌ను బలవంతముగా తెరచి, లాకర్‌లోని వస్తువులను వేలం వేసి, దాని వల్ల వచ్చిన ఖర్చుతో సహా బ్యాంకు బకాయిలను వసూలు చేస్తుంది. లాకర్ అద్దెదారు నుండి ఏదైనా లోటు ఉంటే, దాన్ని వసూలు చేసుకునే స్వేచ్ఛ బ్యాంకుకు కలదు.

| క్ర. సం. | Sol ఐడి ఉన్న శాఖ | లాకర్ నెం. | లాకర్ హోల్డర్ పేరు | రావలసిన బకాయి మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| 1 | బంజారాహిల్స్ (0979) | AE3262 | ప్లాంట్స్ భూమి | 80081 |
| 2 | బంజారాహిల్స్ (0979) | AB1922 | శ్రీ సయ్యద్ ఖాజా ముస్లేహుద్దీన్ | 45188 |
| 3 | బంజారాహిల్స్ (0979) | AB3266 | శ్రీమతి కళ్యాణి సిర్కార్ | 48625 |
| 4 | బంజారాహిల్స్ (0979) | AB3270 | శ్రీ వై కేశవ కృష్ణ | 31400 |
| 5 | బంజారాహిల్స్ (0979) | AB7003 | కుమారి జాకియ శిరీన్ | 55003 |
| 6 | బంజారాహిల్స్ (0979) | AB7048 | శ్రీమతి సైద మునీర ఫాతిమ | 43184 |
| 7 | బంజారాహిల్స్ (0979) | ABGB48 | శ్రీమతి నాగభైరవ సత్యవాణి | 44246 |
| 8 | బంజారాహిల్స్ (0979) | ABGS 5 | శ్రీమతి ఎస్ ఎం హాది | 41546 |
| 9 | బంజారాహిల్స్ (0979) | AEFS 57 | శ్రీమతి పాడూరు కరుణ | 43454 |
| 10 | బంజారాహిల్స్ (0979) | AB 7038 | శ్రీమతి కుడ్సియా షహీన్ ఖాన్ | 43207 |
| 11 | కూకట్‌పల్లి -1906 | AD064 | లింగం అపర్ణ | 33816 |
| 12 | కూకట్‌పల్లి -1906 | CA060 | డి. చంద్రమౌళి | 10297 |
| 13 | కూకట్‌పల్లి -1906 | EA226 | బొడ్ల చంద్ర మోహన్ రెడ్డి | 10104 |
| 14 | కూకట్‌పల్లి -1906 | ED281 | వేణు బొల్లేపల్లి | 35364 |
| 15 | జూబ్లీహిల్స్-1905 | AA044 | తంగిరాల రామకృష్ణ | 13695 |
| 16 | జూబ్లీహిల్స్-1905 | AB012 | పద్మావతి ఆర్ | 28016 |
| 17 | జూబ్లీహిల్స్-1905 | BG018 | రామకృష్ణా రెడ్డి చల్లా | 53713 |
| 18 | జూబ్లీహిల్స్-1905 | CE005 | బి సంపత్ కుమార్ గౌడ్ | 13200 |
| 19 | జూబ్లీహిల్స్-1905 | DG013 | అడుసుమల్లి శ్రీనివాస్ రావ్ | 52873 |
| 20 | జూబ్లీహిల్స్-1905 | DG018 | పద్మావతి ఆర్ | 53058 |
| 21 | ఎంసి బంజారాహిల్స్ (2146) | AG003 | శ్రీనివాస్ బాబు గారపాటి | 54149 |
| 22 | ఎంసి బంజారాహిల్స్ (2146) | DA038 | బొల్లం నర్సింగ్ రావ్ | 13228 |
| 23 | ఎంసి బంజారాహిల్స్ (2146) | DA014 | ఎ.వి. ప్రసాద్ | 13277 |
| 24 | నెల్లూరు (1042) | BA055 | సత్యనారాయణ కోట | 6190 |
| 25 | హైదరాబాద్ మెయిన్ కోఠి (0114) | AA059 | ఎన్. నాగభూషణం | 13645 |
| 26 | హైదరాబాద్ మెయిన్ కోఠి (0114) | CA074 | మదిరాజు పుష్పలత | 16862 |
| 27 | హైదరాబాద్ మెయిన్ కోఠి (0114) | AA028 | సయాద్ ఆదిల్ అహ్మద్ ఖాన్ | 16582 |

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09.07.2025



**PUNJAB & SIND BANK**
(A Govt. of India Undertaking)
అసెట్ రికవరీ బ్రాంచ్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001
Ph: 040-24758063, E-mail: h1558@psb.co.in

# ఇ-వేలం అమ్మకపు నోటీసు
స్థిర మరియు చరాస్తులు

| | |
|---|---|
| తనఖా పెట్టిన ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం | : 21-07-2025 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు |
| EMD మరియు డాక్యుమెంట్లను సమర్పించడానికి చివరి తేదీ & సమయం | : 25.07.2025 సా॥ 5 గం॥ల వరకు |
| ఇ-వేలం/అమ్మకం తేదీ మరియు సమయం | : 29.07.2025 ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు |

**I) M/s ఓం శ్రీ భవాని ఇండస్ట్రీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 6(2)తో చదవబడిన మూవెబుల్ & 8(6) ఇమ్మూవెబుల్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసును జారీ చేయబడింది. క్రింద వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడినట్లు ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత, తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం https://baanknet.com ద్వారా ఎలక్ట్రానిక్ మోడ్‌లో నిర్వహించబడుతుంది మరియు పంజాబ్ & సింద్ బ్యాంక్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీకి **25.07.2025 సాయంత్రం 5.00 గంటలలోపు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది"** ఆధారంగా బిడ్ సమర్పించబడుతుంది, **మొత్తం రూ.3,46,80,610.53. (రూపాయలు మూడు కోట్ల నలభై ఆరు లక్షల ఎనభై వేల ఆరు వందల పది మరియు యాభై మూడు పైసలు మాత్రమే)** 01.09.2019 వరకు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చు మొదలైన వాటితో పాటు 01.09.2019 నుండి భవిష్యత్తు వడ్డీ, ఖర్చు మరియు ఛార్జీలతో సహా రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారు **శ్రీ వడ్నాల రామ్మోహన్ & శ్రీ వడ్నాల మమత** ప్రాతినిధ్యం వహిస్తున్న మెస్సర్స్ ఓం శ్రీ భవానీ ఇండస్ట్రీస్ నుండి 17.10.2024 & 22-01-2025న SARFAESI చట్టం, 2002 ప్రకారం అధీకృత అధికారి తీసుకున్న కింది ఆస్తుల భౌతిక స్వాధీనం ప్రకారం, **బిడ్** క్ర.సం. **1 నుండి 3 వరకు** క్రింద పేర్కొన్న ఆస్తులు.

**II) M/s శ్రీ దుర్గా భవాని పాలిమర్స్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 6(2)తో చదవబడిన మూవెబుల్ & 8(6) ఇమ్మూవెబుల్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసును జారీ చేయబడింది. క్రింద వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడినట్లు ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత, తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం https://baanknet.com ద్వారా ఎలక్ట్రానిక్ మోడ్‌లో నిర్వహించబడుతుంది మరియు పంజాబ్ & సింద్ బ్యాంక్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీకి **25.07.2025 సాయంత్రం 5.00 గంటలలోపు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది"** ఆధారంగా బిడ్ సమర్పించబడుతుంది, మొత్తం **రూ.10,57,82,559.48 (రూపాయలు పది కోట్ల యాభై ఏడు లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల యాభై తొమ్మిది మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** 01.04.2019 వరకు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చు మొదలైన వాటితో పాటు 01.04.2019 నుండి భవిష్యత్తు వడ్డీ, ఖర్చు మరియు ఛార్జీలతో సహా రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారు **శ్రీ వడ్నాల రాంమోహన్, శ్రీ వడ్నాల మమత & వడ్నాల కౌసల్య** ప్రాతినిధ్యం వహిస్తున్న **శ్రీ దుర్గా భవాని పాలిమర్స్** నుండి **17.10.2024**న SARFAESI చట్టం, 2002 ప్రకారం అధీకృత అధికారి తీసుకున్న కింది ఆస్తుల భౌతిక స్వాధీనం ప్రకారం, **బిడ్** క్ర.సం. 4 **నుండి 6 వరకు** వరకు క్రింద పేర్కొన్న ఆస్తులు.

| బిడ్స్ క్ర. సం. | సెక్యూర్డ్ అసెట్స్ షెడ్యూల్ | రిజర్వ్ ధర (రూ.) లక్షల్లో | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) లక్షల్లో | బిడ్ పెంపుదల అమౌంట్ (రూ.) లక్షల్లో |
|---|---|---|---|---|
| 1 | **ఇండస్ట్రియల్ ప్లాట్** ప్లాట్ నెం.243లో సర్వే.నెం.337, **ఐడిఎ రాంపూర్, వరంగల్ అర్బన్** జిల్లాలోని రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1160/2005 ప్రకారం తేదీ 29.12.2005 2703.00 చదరపు గజాల విస్తీర్ణం. ఉత్తర సరిహద్దులో ఉన్న ఆస్తి: 18 మీటర్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.242, **తూర్పు:** స్టోర్ షెడ్ & ఓహెచ్‌టి ప్లాట్ నెం.244, **పశ్చిమం:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు. | 140.86 | 14.08 | 0.50 |
| 2 | **ఇంటి నెం.2-7-434,** 300 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లాట్ నెం. 278లో సర్వే నెం.51లోని వడ్డేపల్లి విలేజ్, ఎక్సైజ్ కాలనీ సుబేదారి **హన్మకొండ**లోని **వరంగల్** అర్బన్ డిస్ట్రిక్ట్-506001లోని రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6894/17 తేదీ: 31.07.2017 **సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.277, శ్రీ విజయ్ కుమార్ ఇంటి నెం.2-7-435: **దక్షిణం:** ప్లాట్ నెం.279, శ్రీ మణి మేకల ఇంటి నెం.2-7-433: తూర్పు: ఓపెన్ ప్లాట్ నెం.272. శ్రీ రంగయ్య చారి, **పడమర:** 30-0 వైడ్ రోడ్ | 193.97 | 19.39 | 0.50 |
| 3 | మునిసిపల్ హౌస్ నెం.1- 2-19 & 20 గగన్ మహల్ రోడ్, దోమల్‌గూడ, దోమల్‌గూడ, హైదరాబాద్, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1471/2013 తేదీ.18.03.2013 ప్రకారం బ్లాక్ E లోని 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.E-205 కలిగిన ఇల్లు 1696.50 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 2899.25 చదరపు గజాల స్థలంలో 50 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటా, సరిహద్దుగా **ఉత్తరం:** ఫ్లాట్ నెం.204 D బ్లాక్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** మెట్లు మరియు కారిడార్ | 109.43 | 10.94 | 0.50 |
| 4 | వరంగల్ జిల్లా, హనమకొండలోని సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో ఉన్న GWMC H.No.2-7-593 (ప్లాట్ నం.123, Sy.No.407లో, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామంలోని 300.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ఉన్న ఇల్లు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.18/2017 ప్రకారం. **సరిహద్దు : ఉత్తరం:** ఇంటి నం.2-7-594 (ప్లాట్ నం.124లో), దక్షిణం: ఇంటి నం.2-7-592 (ప్లాట్ నం.122లో), తూర్పు: ఇంటి నం.2-7-605 (ప్లాట్ నం.134లో), **పడమర:** 40'-0'' వెడల్పు గల రోడ్డు. | 174.08 | 17.40 | 0.50 |
| 5 | **ఇండస్ట్రియల్ ప్లాట్** ప్లాట్ నం. 242 సర్వే నం. 337, ఐడిఎ రాంపూర్, వరంగల్ అర్బన్ జిల్లా 2592.92 చదరపు గజాల విస్తీర్ణం రిజి. రిలీజ్ డీడ్ డాక్. నం. 1081/2005 తేదీ 15.12.2005 & సేల్ డీడ్ డాక్. నం. 574/1993 తేదీ 02.09.1993 ప్రకారం. **సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.243, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.241, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. , | 151.33 | 15.13 | 0.50 |
| 6 | వరంగల్ (యు) జిల్లాలోని **ఐడిఎ రాంపూర్**లోని సైట్ నెం. 337లోని **ప్లాట్ నెం. 232లో** 2583.36 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న పారిశ్రామిక ప్లాట్. నమోదు చేసిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1039/2016 తేదీ 11.04.2016 ప్రకారం **సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం. 233, దక్షిణం వైపు: ప్లాట్ నెం. 231, తూర్పు వైపు: 12 మీటర్ల వెడల్పు గల రోడ్డు, పశ్చిమం వైపు: ప్లాట్ నెం. 228. | 179.33 | 17.93 | |
| | వరంగల్ అర్బన్ జిల్లా, **ఐడిఎ రాంపూర్,** సైట్ నెం. 337లోని **ప్లాట్ నెం. 240 (సైట్-ఎ)**లో 2817.80 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న **పారిశ్రామిక ప్లాట్.** రిజిస్ట్రేషన్ ప్రకారం సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 621/2015 తేదీ 30.10.2014. **సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం. 245, దక్షిణం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 239, పశ్చిమం: ప్లాట్ నెం. 241. | 187.34 | 18.73 | |
| | వరంగల్, ధర్మసాగర్ మండలం, మడికొండ, రాంపూర్ గ్రామం, ఐడిఎ రాంపూర్, ప్లాట్ నెం.337, ప్లాట్ నెం.232, 240 వద్ద ఉన్న **M/s దుర్గా భవానీ పాలిమర్స్ - టార్పాలిన్ తయారీ యూనిట్** యొక్క హైపోథికేటెడ్ ప్లాంట్ & మెషినరీ. **ప్లాంట్ & మెషినరీ ఉన్న ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.233, **దక్షిణం:** ప్లాట్ నెం.231, **తూర్పు:** 12 మీటర్ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.228. (ప్రాపర్టీ వివరణ క్రింద) | 240.87 | 24.08 | |
| | | Total Rs.607.54 | Total Rs.60.76 | 0.50 |

| క్రం.సం | ప్రాపర్టీ వివరణ - టార్పాలిన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ |
|---|---|
| 1 | ఎక్స్‌ట్రూషన్ కోటింగ్ ప్లాంట్ మోడల్ JP 80 CRT 2200 JP ఎక్స్‌ట్రూషన్స్ లిమిటెడ్ 27.06.2017 0321 |
| 2 | ప్లాస్టిక్ ఎక్స్‌ట్రూషన్ మెషినరీ JP 80 R 250/1100 JP ఎక్స్‌ట్రూషన్స్ లిమిటెడ్ 27.06.2017 0322 |
| 3 | ప్లాస్టిక్ ఎక్స్‌ట్రూషన్ పార్ట్స్ JP ఎక్స్‌ట్రూషన్స్ లిమిటెడ్ 23.11.2017 498 |
| 4 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ జైకో 6 జైకో ఇండస్ట్రీస్ 29.06.2017 092 |
| 5 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ జైకో 6 జైకో ఇండస్ట్రీస్ 29.06.2017 093 |
| 6 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ జైకో 6 జైకో ఇండస్ట్రీస్ 29.06.2017 094 |
| 7 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF - 812 జైకో ఇండస్ట్రీస్ 25.06.2017 GSTJ1015 |
| 8 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF - 812 జైకో ఇండస్ట్రీస్ 08.08.2017 GSTJ1027 |
| 9 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF- 812 జైకో ఇండస్ట్రీస్ 19.08.2017 GSTJ1036 |
| 10 | పార్ట్స్ ఆఫ్ సర్క్యులర్ లూమ్స్ జైకో ఇండస్ట్రీస్ 01.09.017 GSTJ1043 |
| 11 | 36'' వీవింగ్ రింగ్ జైకో ఇండస్ట్రీస్ 21.09.2017 GSTJ1058 |
| 12 | 2 హెడ్ T1, 2 హెడ్ టార్పాలిన్ సీలింగ్ మెషిన్ పాలీసీల్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 24.06.2017 12-2017-18 |
| 13 | 6 హెడ్ టార్పాలిన్ సీలింగ్ మెషిన్ పాలీసీల్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 24.06.2017 13-2017-18 |
| 14 | ఆటో స్టాప్లింగ్ M/c పాలీసీల్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 17.11.2017 41 |
| 15 | 200 KVA స్టాటిక్ కన్వర్టర్ పవర్ మైక్రో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, 26.06.2017 00685 |
| 16 | కూలింగ్ టవర్ ఫ్రాంక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, 28.06.2017 290 |
| 17 | 3TR చిల్లర్ & స్క్రూ కంప్రెసర్ ఆర్మ్ స్ట్రెంత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 28.06.2017 289 |
| 18 | ఆర్మ్ స్ట్రెంత్ గిన్జా మెషినరీ మిగ్ కో., — ASIC 000123/1718 |
| 19 | బ్రాండ్ స్విచింగ్ మెషిన్ గిన్జా మెషినరీ మిగ్ కో., ---- GINZA\540/1718 |
| 20 | టేబుల్ ఫర్ కుట్టుపని గిన్జా మెషినరీ మిగ్ కో., ు GINZA\541/1718 |
| 21 | ఎలే క్లచ్ మోటార్ గిన్జా మెషినరీ మిగ్ కో., --- GINZA\542/1718 |
| 22 | 3 టన్ SGEOT క్రేన్ మెటీరియల్ A.N. ఇంజనీరింగ్స్ 25 17.10.2017 |
| 23 | 3 టన్ SGEOT క్రేన్ మెటీరియల్ A.N. ఇంజనీరింగ్స్ 28 11.11.2017 |
| 24 | ఐలెట్స్ పంచింగ్ మెషిన్ K.K. ట్రేడింగ్ కో., 78 28.10.2017 |
| 25 | వివిధ ఎలక్ట్రికల్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ు- 12.01.2016 |
| 26 | వివిధ ఎలక్ట్రికల్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ు- 12.01.2016 |
| 27 | వివిధ ఎలక్ట్రికల్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ు- 12.01.2016 |

***నోట్: బిడ్ క్ర.సం. 6 (ల్యాండ్స్ & బిల్డింగ్స్) & (మెషినరీ & ఎక్విప్‌మెంట్)లో పేర్కొన్న ఐటమ్స్ ఒకే బిడ్‌లో కలిపి అమ్మడం జరుగుతుంది.**

నిబంధనలు %ు% షరతులు

1. ఆన్‌లైన్ E-వేలం వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com ద్వారా, నిర్దేశించిన తేదీ మరియు సమయంలో నిర్వహించబడుతుంది. ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్ ID మరియు మొబైల్ నంబర్‌ను ఉపయోగించి https://baanknet.com ద్వారా నమోదు చేసుకోవాలి. ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ మరియు అప్‌లోడ్ ఫార్మాలిటీలను చాలా ముందుగానే పూర్తి చేయాలి.
2. EMD చెల్లింపు: ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి ఇమెయిల్-ID మరియు మొబైల్ నంబర్‌ను ఉపయోగించి పోర్టల్ (https://baanknet.com)లో నమోదు చేసుకోవాలని అభ్యర్థించబడింది. e-KYC ప్రక్రియను Digilocker ద్వారా చేయాలి మరియు KYC ధృవీకరణ పూర్తయిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు లాగిన్ అయి EMD చెల్లింపు చేయవచ్చు. EMD చెల్లింపు కోసం ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు కొనుగోలుదారుగా లాగిన్ అయిన తర్వాత పోర్టల్‌లో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు. చెల్లింపు గేట్‌వే ద్వారా మరియు చలాన్‌లను సృష్టించడం ద్వారా మరియు మొత్తాన్ని వాలెట్‌లో డిపాజిట్ చేయడం ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. నిర్ణీత సమయానికి ముందే చెల్లింపు జరిగేలా చూసుకోవాలి. ఆసక్తిగల బిడ్డర్ e-వేలం ముగిసే ముందు https://baanknet.com, వేలం పోర్టల్‌లో ప్రీ-బిడ్ EMDని డిపాజిట్ చేయాలి. EMD ఎటువంటి వడ్డీని కలిగి ఉండదు, విజయవంతం కాని బిడ్డర్ల EMD వాపసు కోసం, బిడ్డర్ https://baanknet.comలో లాగిన్ అవ్వడం ద్వారా మరియు కొనుగోలుదారు మాన్యువల్‌లో ఇవ్వబడిన రీఫండ్ కోసం విధానాన్ని అనుసరించడం ద్వారా e-వేలం సర్వీస్ ప్రొవైడర్ నుండి ఆన్‌లైన్‌లో వాపసును కోరాలి. విజయవంతం కాని బిడ్డర్ యొక్క EMD మొత్తాన్ని వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వడం జరుగుతుంది.
3. బిడ్డర్ పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లో పేర్కొన్న జాబితా నుండి ఆఫర్ సమర్పించబడిన ఆస్తిని ఎంచుకోవాలి మరియు / లేదా బిడ్డర్ నేరుగా ఆస్తి IDని నమోదు చేయవచ్చు. సందేహాల కోసం నంబర్-8291220220 & ఇమెయిల్ ఐడి: support.baanknet@psballiance.comని సంప్రదించండి. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం, దయచేసి https://baanknet.com హోమ్ పేజీలో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ లింక్‌ను చూడండి.
4. బిడ్డర్ యొక్క ఇ-వాలెట్ బిడ్డింగ్ సమయంలో EMD మొత్తానికి సమానమైన లేదా అంతకంటే ఎక్కువ బ్యాలెన్స్ కలిగి ఉండాలి.
5. ఇ-వేలం సమయంలో, బిడ్డర్లు చివరి బిడ్ కోట్ కంటే ఎక్కువ మరియు అంతకంటే ఎక్కువ ఇంటర్-సే బిడ్డింగ్‌లో అధిక బిడ్‌ను అందించడానికి అనుమతించబడతారు మరియు బిడ్ మొత్తంలో పెరుగుదల పేర్కొన్న ఇంక్రిమెంట్ మొత్తంగా ఉండాలి. బిడ్డర్లు వరుసగా అధిక బిడ్‌ను కోట్ చేయడానికి పది నిమిషాల సమయం ఇవ్వబడుతుంది మరియు చివరి అత్యధిక బిడ్‌కు పది నిమిషాల గడువు ముగిసిన తర్వాత ఏ బిడ్డర్ అయినా అధిక బిడ్‌ను అందించకపోతే, ఇ-వేలం మూసివేయబడుతుంది.
6. అమ్మకపు నోటీసు, ఇ-వేలం యొక్క నిబంధనలు & షరతులు, ఇ-వేలం యొక్క కార్యాచరణ భాగంపై సహాయ మాన్యువల్‌ను సరిగ్గా చదవడం ఉద్దేశించిన బిడ్డర్(లు) బాధ్యత.
7. అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం ఖరారు చేయబడిన తర్వాత, విజయవంతమైన బిడ్డర్‌కు పైన సూచించబడిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్‌తో నమోదు చేయబడిన SMS/ఇమెయిల్ ద్వారా సమాచారం అందించబడుతుంది.
8. సెక్యూర్డ్ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించడం జరగదు.
9. విజయవంతమైన వేలం కొనుగోలుదారు/బిడ్డర్ వేలం ఖరారు/ముగిసిన వెంటనే అంటే అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత బిడ్ మొత్తంలో 25% (అంటే ముందుగా డిపాజిట్ చేసిన EMD మొత్తంతో సహా) డిపాజిట్ చేయాలి. బిడ్/కొనుగోలు ధర యొక్క మిగిలిన మొత్తాన్ని విజయవంతమైన వేలం కొనుగోలుదారు/బిడ్డర్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన పదిహేనవ రోజు లేదా ఆలోపు అధీకృత అధికారికి చెల్లించాలి లేదా కొనుగోలుదారు మరియు సెక్యూర్డ్ రుణదాతల మధ్య వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధి, ఏ సందర్భంలోనైనా మూడు నెలలు మించకూడదు. నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైతే, విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన మొత్తాన్ని బ్యాంకుకు జప్తు చేస్తారు మరియు అధీకృత అధికారికి ఆస్తి యొక్క కొత్త వేలం/అమ్మకాన్ని నిర్వహించే స్వేచ్ఛ ఉంటుంది మరియు డిఫాల్ట్ చేసిన బిడ్డర్‌కు జప్తు చేయబడిన మొత్తం మరియు ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు.
10. చెల్లింపు డిఫాల్ట్: పైన పేర్కొన్న విధంగా అదే రోజు లేదా తదుపరి పని దినాన బిడ్ మొత్తంలో 25% (EMDతో సహా) చెల్లించకపోవడం మరియు / లేదా నిర్ణీత సమయంలోపు బ్యాలెన్స్ బిడ్ మొత్తంలో 75% చెల్లించకపోవడం వలన ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది. విజయవంతమైన బిడ్డర్ చెల్లించిన EMD మరియు ఇతర డబ్బులను అధీకృత అధికారి బ్యాంకుకు జప్తు చేస్తారు మరియు డిఫాల్ట్ చేసిన కొనుగోలుదారు ఆస్తికి లేదా దానిని తరువాత విక్రయించబడే మొత్తంలో ఏదైనా భాగానికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను కోల్పోతారు.
11. విజయవంతమైన బిడ్డర్ బ్యాంకుకు అమ్మకపు పరిహారాన్ని చెల్లించడం ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం TDSకి లోబడి ఉంటుంది మరియు విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో మిగిలిన 75% డిపాజిట్ సమయంలో మాత్రమే TDS జమ చేయాలి.
12. బిడ్‌లో పేర్కొన్న పేర్లు కాకుండా ఇతర పేర్లను అమ్మకపు ధృవీకరణ పత్రంలో చేర్చడానికి/ప్రత్యామ్నాయంగా ఉంచడానికి ఎటువంటి అభ్యర్థనను స్వీకరించరు. అమ్మకపు ధృవీకరణ పత్రం విజయవంతమైన బిడ్డర్ పేరుతో మాత్రమే జారీ చేయబడుతుంది.
14. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీకి వ్యతిరేకంగా DRT/DRAT/హైకోర్టు లేదా మరే ఇతర కోర్టు జారీ చేసిన ఏదైనా స్టే/ఇంజక్షన్/నిషేధం ఉత్తర్వుల వద్ద అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయబడదు. అంతేకాకుండా, ఈ కాలంలో డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ చేసిన డిపాజిట్, అమ్మకపు ధృవీకరణ పత్రం అమలు చేయబడే వరకు, వడ్డీ లేని డిపాజిట్ ఖాతాలో ఉంచబడుతుంది. డిపాజిట్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా లేదా అమ్మకపు రద్దు కోసం తిరిగి ఇవ్వమని ఎటువంటి అభ్యర్థనను స్వీకరించరు. DRT/DRAT/హైకోర్టు లేదా మరే ఇతర కోర్టు తదుపరి చర్యలను నిలిపివేసినట్లయితే, వేలం వాయిదా వేయబడుతుంది లేదా రద్దు చేయబడుతుంది మరియు దానిలో పాల్గొనే వ్యక్తులు అధీకృత అధికారి/బ్యాంక్‌కు వ్యతిరేకంగా నష్టపరిహారం, పరిహారం లేదా అటువంటి వాయిదా లేదా రద్దుకు ఖర్చును క్లెయిమ్ చేసే హక్కు ఉండదు.
15. ఉద్దేశించిన కొనుగోలుదారు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో లేదా బ్యాంక్ వారి ఖర్చుతో ఆస్తిని తనిఖీ చేయవచ్చు. టైటిల్ డాక్యుమెంట్ & బ్యాంకు వద్ద అందుబాటులో ఉన్న ఇతర పత్రాల గురించి తనిఖీ కోసం, ఉద్దేశించిన బిడ్డర్లు కార్యాలయ సమయాల్లో పంజాబ్ & సింధ్ బ్యాంక్ యొక్క సంబంధిత శాఖను సంప్రదించవచ్చు.
16. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన విక్రయిస్తున్నారు మరియు ఉద్దేశించిన బిడ్డర్లు వారి స్వంత వివేకవంతమైన స్వతంత్ర విచారణలు చేసి సంబంధిత రిజిస్ట్రార్/%హ=వా%/ఆదాయం బ్యాంక్ ఛార్జీతో పాటు అమ్మకపు పన్ను, ఎక్సైజ్/GST/ఆదాయపు పన్ను వంటి ఏదైనా అధికారం యొక్క భారాలు మరియు క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ఛార్జీలకు సంబంధించిన రికార్డులు/ఇతర చట్టబద్ధమైన అధికారులను ధృవీకరించాలి మరియు వారి బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిపై టైటిల్ స్వభావం, వివరణ, పరిధి, నాణ్యత, పరిమాణం, షరతు, భారం, తాత్కాలిక హక్కు, ఛార్జ్, చట్టబద్ధమైన బకాయిలు మొదలైన వాటి గురించి తమను తాము సంతృప్తి పరచుకోవాలి. ఈ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరుస్తుందని భావించబడదు. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా మూడవ పక్ష భారాలు/క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత ఛార్జీలు/బాధ్యతల కోసం అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి, ఆస్తిపై లేదా మరే ఇతర విషయంపై ఎలాంటి క్లెయిమ్‌లు స్వీకరించబడవు.
17. అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి ఏదైనా అనుమతి/లైసెన్స్, NOC మొదలైన వాటిని సేకరించడానికి బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. అధీకృత అధికారులు/సెక్యూర్డ్ క్రెడిటార్ బాకీ ఉన్న నీరు/సేవా ఛార్జీలు, బదిలీ రుసుములు, విద్యుత్ బకాయిలు, మున్సిపల్ కార్పొరేషన్/స్థానిక సంస్థ/కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెల్లించాల్సిన బకాయిలు లేదా పేర్కొన్న ఆస్తి అమ్మకానికి సంబంధించి మరియు/లేదా దానికి సంబంధించి ఏవైనా ఇతర బకాయిలు, పన్నులు, రుసుములు, బదిలీ రుసుములు వంటి ఏవైనా బకాయిలకు బాధ్యత వహించరు. విజయవంతమైన బిడ్డర్లు ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఆదాయపు పన్ను నిబంధనలను పాటించాలి మరియు వర్తించే రేట్ల ప్రకారం అధికారులకు పన్ను చెల్లించాలి.
18. బిడ్డర్ సరైన ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైనవాటిని నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం లేదా సాంకేతిక లోపాలు లేదా ఇ-వేలాన్ని ప్రభావితం చేసే కారణం/ఆకస్మిక పరిస్థితుల కారణంగా ఏదైనా అంతరాయానికి బ్యాంక్ బాధ్యత వహించదు.
19. ఆస్తి బ్యాంకు సింబాలిక్ స్వాధీనంలో ఉంటే మరియు బిడ్డర్ సింబాలిక్ స్వాధీనంలో ఆస్తిని కొనుగోలు చేస్తుంటే, అది వారి స్వంత రిస్క్ మరియు వారిదే బాధ్యత.
20. బిడ్(లు) యొక్క చెల్లుబాటు, బిడ్ మొత్తం, EMD లేదా బిడ్డర్ యొక్క అర్హత, బిడ్డర్‌ను ప్రాతినిధ్యం వహించే వ్యక్తి అధికారం వంటి ఏవైనా వివాదం తలెత్తితే, అధీకృత అధికారి యొక్క వివరణ మరియు నిర్ణయం తుది అవుతుంది. అటువంటి సందర్భంలో, బ్యాంకు తన స్వంత అభీష్టానుసారం అమ్మకాన్ని ప్రారంభించి, ఆస్తిని ఎప్పుడైనా మరియు ఎప్పుడైనా అమ్మకానికి పెట్టే హక్కును కలిగి ఉంటుంది. ఏదైనా రకమైన వివాదం కోసం, బిడ్డర్ సంబంధిత శాఖ యొక్క సంబంధిత అధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.
21. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటర్ బ్యాంక్ ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది.
22. ఈ అమ్మకం SARFAESI చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లో సూచించబడిన షరతు/నియమాలు/నిబంధనలకు లోబడి ఉంటుంది మరియు పైన పేర్కొన్న నిబంధనలు %ు% షరతులకు లోబడి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం ఎవరైనా సంభావ్య బిడ్డర్లు ఉంటే అధీకృత అధికారిని టెలిఫోన్ నంబర్/మొబైల్ నంబర్ 9855227889 ద్వారా సంప్రదించవచ్చు.

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ రూల్ 6(2) /8(6)/రూల్ 9(1) కింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 6(2) /8(6) & రూల్ 9(1) కింద నోటీసుగా కూడా పరిగణించవచ్చు, పైన పేర్కొన్న తేదీలో E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు నోటీసుగా కూడా పరిగణించవచ్చు. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని రుణగ్రహీత/హామీదారులు ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేకుంటే SARFAESI చట్టం, 2002లో నిర్దేశించిన నిబంధన ప్రకారం బ్యాంక్ ఆస్తిని విక్రయిస్తుంది

QR Codes

సం/- అధీకృత అధికారి
పంజాబ్ & సింధ్ బ్యాంక్

తేదీ: 05-07-2025
ప్రదేశం: హైదరాబాద్

## కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి...

కోదాడ జులై 9 (సాక్ష్యం)

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలి అని భగత్ సింగ్



విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని , నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26వేల జీతం ఇవ్వాలని, సంఘటిత అసంఘటిత కార్మికులకు పెన్షన్ 9000 ఇవ్వాలి అని, పాత పెన్షన్ విధానాలను పునరుద్ధరించాలి అని ప్రభుత్వం ని ఆయన డిమాండ్ చేశారు.సుమారు 500 మంది పైగా మహిళ ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ, హేమలత, విజయలక్ష్మి, కళమ్మ, నాగమణి, సురేష్, దేగ హనుమంతు, నాగేంద్రబాబు, పద్మ,జ్యోతి, గీత, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం.. ఇది మొదటి అడుగు మాత్రమే

**కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్**

**సిఐటియు జిల్లా నాయకులు మంగలి నర్సింలు**

**తెలంగాణలో 10 గంటల పని విధానం అమలు చేసే పద్ధతి విరమించుకోవాలి**

నారాయణఖేడ్ జులై 09( సాక్ష్యం న్యూస్ ):

కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని 10 గంటల పని అమలు చేయాలని తీసుకొచ్చిన జీవో 282 ను రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర అంశాలపై నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించి అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది సిడిపిఓ సిఐటియు నాయకుల మధ్య ఉద్రిక్తత నెలకొందిలి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మంగలి నర్సింలు ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి లు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తు కేంద్రం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు ఖబర్దార్ మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశవ్యాప్తంగా కదిలింది, సంఘటితమై పోరాటాల్లోకి వచ్చింది, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి



అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని, కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును



కాలరయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా జీతభత్యాల కోసం, సదుపాయాల కోసం బేరసారాలు ఆడకుండా చేయడం అంటే అది పెట్టుబడుదారుల లాభాలను కాపాడడం తప్ప మరోటి కాదన్నారు. కార్మికులు, ప్రజలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లేబర్ కోడ్ల అమలులో భాగంగానే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేయడం సరైనది కాదని తక్షణమే తగ్గించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం 26000/- ఇవ్వాలని, స్కీం వర్కర్స్ అందరికీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ కెవిపిస్ జిల్లా నాయకులు కొతారి నర్సింలు గణపతి శివరాజ్ సతీష్ మున్సిపల్ జిపి యూనియన్ నాయకులు రవి చంద్రకళ రాజు నాగయ్య ఏసు బాలప్ప అంజయ్య ఎల్లయ్య నారాయణ అంబయ్య కుమార్ ఆదం లాలయ్య చుక్కారాం అనురాధ నాగేశ్వరి రమాదేవి సువర్ణ స్వరూప లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగొండపాలెం అనాభివృద్ధికీ 'వలస 'నేతలే కారకులు..?

**వలస నాయకులకు సత్రాలు వలె " ఎర్రగొండపాలెం "..!**

**గెలిచినా, ఓడినా అమ్మో అక్కడ నివాసం మేము ఉండలేము..?**

**స్థానిక నేతల్లో..లోపించిన ప్రాంతీయ అభిమానం..?**

**వలస నేతల అడుగుజాడల్లో..మరికొందరు ప్రభుత్వ అధికారులు..?**

**కేవలం కాగితాలకే..పరిమితమైన ప్రజాభివృద్ధి..!**

సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్:

యర్రగొండపాలెం శాసనసభ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశంజిల్లాలోనిది.ఇది షెడ్యూల్డ్ కులాల (%ాజ%) అభ్యర్థుల కోసం రిజర్వ్ చేయబడింది.ఈ నియోజకవర్గం 2008లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏర్పడింది.యర్రగొండపాలెం నియోజకవర్గం ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి.చంద్రశేఖర్ గెలిచి ఈ నియోజకవర్గానికి ప్రస్తుత శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. గడిచిన 2009 ఎర్రగొండపాలెం అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తరుపున రాజకీయ అరంగ్రేటం చేసిన " సురేష్ " ఉన్నత విద్యాభ్యాసం కలిగిన యువనేత నియోజకవర్గ ప్రజల తరరాతలని మార్పు తెస్తాడని,నిరుద్యోగ సమస్య పై,




వెలుగొండ ప్రాజెక్టు సంపూర్ణ నిర్మాణానికి కృషి చేస్తాడని,పేదరిక నిర్మూలనకు పెద్ద పెద్ద పరిశ్రమలను ఎర్రగొండపాలెంలో ఏర్పాటుకు నాంది పలుకుతారని కొండంత ఆశతో.. నిస్సహాయ,నిరుపేద నియోజకవర్గ ఓటర్లు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే..సురేష్ మాత్రం చుట్టాలబ్బాయి వలె..అడపాదడపగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాల ప్రారంభ దినోత్సవాలకు మెరుపుతీగల వచ్చి వెళ్తూ తూతూ మంత్రంగా నియోజకవర్గ అసెంబ్లీ ఓటర్ల కళ్ళల్లో ఆవగింజంతైన అభివృద్ధి,సంక్షేమం ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమవడమే కాకుండా " ఐక్యంగా ఉన్నటువంటి కుటుంబాలలో " అగ్గి రాజేసి " డ్రామాలు ఆడిన దాఖలాలు కొక్కొల్లులు..తదుపరి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన " డేవిడ్ రాజ్ " మాత్రం ఎర్రగొండపాలెంలో దివంగత నేత " వేగినాటి.కోటయ్య " తరువాత ఆ తరహాలో నియోజకవర్గంలో ప్రజారంజకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను,ప్రజా అభివృద్ధిలోనూ " అసెంబ్లీ అభివృద్ధి ప్రధాతగా " ఖ్యాతి గడించారు.నేటికీ ఆయన భౌతికంగా ప్రజల మధ్య లేనప్పటికీ.. నాటి నుండి నేటికీ చేసిన



అభివృద్ధే ప్రధానంగా అద్దం పడుతుంది.తరువాత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సురేష్ జగన్ అధికార ప్రభుత్వ మంత్రివర్గ క్యాబినెట్లో వరుసగా రెండు శాఖలకు వివిధ సమయాల్లో రాష్ట్రం మంత్రిగా సురేష్ కొనసాగినప్పటికీ..ఎర్రగొండపాలెం అసెంబ్లీలో వలస నేత గాన్నే కొనసాగుతూ.. అసమర్థ ప్రజా పాలకులుగా అపకీర్తి పాలే.. ఆఖరికి రాష్ట్ర మంత్రిగా తన అసెంబ్లీ స్థానాన్నే కాపాడుకోలేక..చతికిలపడి.. ఆఖరికి సురేష్ నాయకత్వం ప్రజా తీర్పులో ఓటమిపాలవడం జరిగింది..అనంతరం 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా రాకెట్ వేగంతో చంద్రన్న గాలి వీసినప్పటికీ ఎర్రగొండపాలెం అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం.. యధామాముల్...తద్ భవిష్యత్తు అనే రీతిలో వైసిపి అభ్యర్థి " చంద్రశేఖర్ " స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.కానీ రాష్ట్రస్థాయిలో వైకాపా ఘోరంగా విఫలమై, ఆఖరికి ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోవడంతో.. పేరుకు తొలిసారి ఎమ్మెల్యే మాదిరిగా కొనసాగుతూ కేవలం శుభకార్యాలకు,అడపాదడపా పార్టీ కార్యక్రమాలకు వస్తూపోతూ కాలం గడుపుతున్నారు..ఈయన చేతిలో స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైన తొలిసారి అసెంబ్లీ అభ్యర్థి " ఎరిక్షన్ బాబు " కూడా వలస నేతగానే ఎర్రగొండపాలెం అసెంబ్లీ ఓటర్లకు నిత్యం అందుబాటులో లేకుండానే ఆయన తన పరిపాలన విభాగాన్ని " మార్కాపురం " పట్టణం నుండే నాయకత్వం నడిపిస్తూ పార్టీ కార్యక్రమాలకు,వివాహ శుభకార్యాలకు అడపాదడపగా హాజరవుతుండడం గమనార్హం.ఇప్పటికైనా ప్రభుత్వ పరిపాలన ప్రజా నాయకులు.. నిర్లక్ష్యాన్ని వీడి..అంత:కరణ శుద్ధితో నిత్యం అసెంబ్లీ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని తెదేపా పార్టీలో వర్గ విభేదాలు లేకుండా సీనియర్లను గౌరవిస్తూ,యువతను ప్రోత్సహిస్తూ, నిరుద్యోగులకు అండగా ఉంటూ,నిరుపేద ప్రజల జీవితాల్లో చిరు దీపమై,ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు కూడా వారి,వారి ఉద్యోగ స్థానిక స్థానాలలో అందుబాటులో ఉండే విధంగా ప్రోత్సహిస్తూ, కాగితాలకే పరిమితమైన అసెంబ్లీ ప్రజా అభివృద్ధిని రాష్ట్రస్థాయిలో ఖ్యాతి గడించేలా " స్థానిక సుపరిపాలన " అందించాలని,తద్వారా రానున్న 2029 అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన అభివృద్ధి..చూపి.. గర్వంగా..ఓటర్ల ఆశీస్సులతో గెలుపొందాలంటూ ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలతో రాసిన ఈ విశ్లేషణత్మక కథనం మాత్రమే ఇది..

# గురువు లేకపోతే అంతా చీకటే..!

సాక్ష్యం న్యూస్, శివంపేట:

గురువులేనివాడు అంధుడితో సమానం అనే నానుడి ఉంది.. వ్యక్తికి తొలి గురువు అమ్మే, కానీ గురువు మాత్రం రెండో తల్లి. మనిషి రెండు సార్లు జన్మిస్తాడని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తల్లిదండ్రుల కలయికతో తొలిసారి... విశ్వసనీయమైన గురువును అంగీకరించడం ద్వారా రెండోసారి జన్మిస్తాడు. గాయత్రి మాత సహకారంతో వేద విజ్ఞానం, వ్యక్తిత్వం అలవరుచుకోవడంలో గురువు తండ్రి పాత్రను పోషిస్తాడు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయి. గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటిలోనే మనిషి కూరుకుపోతాడు. ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తి కూడా. ఉపనిషత్తులలో కఠోపనిషత్తుకు విశిష్ట స్థానం ఉన్నది. ఇది హృదయోపాసన ద్వారా ముక్తిని సాధించే విద్యను ప్రవచించింది. దీనిలో మృత్యువే గురువు. ఇది మృత్యుంజయ విద్యను ఉపదేశించింది. శంకరాచార్యులు భాష్యం రాసిన పది ఉపనిషత్తులతో ఇది కూడా ఒకటి. వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రయాణం చేసి దానికి సంబంధించిన అనుభవం పొందుతాడు. మార్గంలో సూచనలు లేకపోతే ప్రయాణం దారి తప్పే అవకాశాలు ఎక్కువ. జ్ఞాన బోధ వల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుంది. అది గురువు వల్లే సాధ్యం. అస్పష్టమైన ఆలోచనలుండే



వ్యక్తి పొగమంచులాంటి వాడు. పొగమంచులో ప్రయాణం, అంధుడి ప్రయాణం లాంటిది. గురువు సమాచారం అందించి, మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడు. గురువులు, పరమ గురువులు లేరని కొందరు వాదిస్తారు. తన గురించి తెలుసుకోవాలనే తపించువారికి గురువు దర్శనమిస్తాడు. ప్రతి సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాడు.

తన చుట్టూ చేరిన శిష్యులకు వారి నిజ స్వరూపాన్ని గుర్తుచేసి, అమరులని, వెలుగు స్వరూపులని ఎవరికి వారు అనుభవం ద్వారా తెలుసుకొనేటట్టు మార్గదర్శకత్వం చేస్తాడు. గురువు తన సాన్నిధ్యం శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుంది. అది అయస్కాంతం వద్ద ఇనుప ముక్కలో కలిగిన మార్పు లాంటిది.మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైంది. యోగశాస్త్రం ప్రకారం 'సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికీ గురువు. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం'.గురువు అనే తత్త్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుంది. పూర్వ కాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడు. ఇక్కడ గురువు చెప్పిన పనిని, ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలి. కాని నేటి తరంలో శిష్యులకు స్వతంత్రం ఎక్కువైంది.



వేదకాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంత వరకూ శిష్యుడు గురువు సంరక్షణలో ఉండేవాడు. గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో పురోగమించేవాడు.లోకానికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మామూలు రోజులలో కన్నా గురు పూర్ణిమ నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా లభిస్తాయి. అందుకే ఆ రోజు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారని నమ్ముతారు.

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మౌలిక వసతుల కల్పనకు నివేదికను అందజేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్ జులై9 ( సాక్ష్యం న్యూస్ ) :



వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ఆయా క్లినికల్ విభాగాల్లో వసతుల కేటాయింపునకు సంబంధించిన వివరాలతో కూడిన సూక్ష్మ ప్రణాళిక నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని సమావేశపు హాలులో వైద్యాధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశమై నిర్మాణ పనులను, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ రేడియాలజీ పాథాలజీ ఫోరెన్సిక్, అనిస్థీషియా బయో కెమిస్ట్రీ ఫారెన్సిక్ మెడిసిన్, తదితర క్లినికల్ విభాగాలకు భవనాలలో కేటాయించిన అంతస్తుల వారిగా గదులు, ఇంకను ఇతర విభాగాల ఏర్పాటు కొరకు కావలసిన గదులు, సంబంధిత క్లినికల్ విభాగాల కు అవసరమగు మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ భవనంలో ప్రాథమికంగా కేటాయించిన ఆసుపత్రిలోని వివిధ అంతస్తులలో వివిధ విభాగాల వైద్యాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో అంతస్తుల వారిగా ఆయా క్లినికల్ విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించి సమర్ధ వంతంగా నిర్వహించుటకు కావలసిన సదుపాయాల గురించి సూక్ష్మ ప్రణాళిక నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వివిధ క్లినికల్ విభాగాల కేటాయింపునకు కావలసిన అంశాలను తెలియజేస్తూ సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసి ఉంచాలని ఆయా శాఖాధిపతులకు సూచించారు.



త్వరగా సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసినట్లయితే ఆయా శాఖలకు కేటాయించాల్సిన వనరులు, వసతులు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ పరికరాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలన్నారు. దీనికితోడుగా అవసరమగు కొత్త పరికరాలు సంబంధిత శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏ అంతస్తులో ఏయే విభాగాల్లో వసతులు ఉండాలో ఆ సూక్ష్మ ప్రణాళికలో ఉండాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నివేదించే సూక్ష్మ ప్రణాళిక గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సుపరింటెండెంట్ కిశోర్, ఎల్ అండ్ టి అధికారి శరవరన్, జిల్లా ఆర్ అండ్ బి. అధికారి రాజేందర్, టీఎస్ ఎంఐడిసి డీఈ, ఆర్ఎంవోలు, వివిధ విభాగాల వైద్య శాఖాధిపతులు తదితరులు

## బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కన్వీనర్‌గా గట్టు మొగలయ్య



**చౌటుప్పల్ జూలై 09 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన గట్టు మొగులయ్య ముదిరాజ్ తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ,మండల కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జేట్ట కృష్ణ కి ఈ సందర్భంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## సాయి మందిరంలో మొదలైన గురు పౌర్ణమి ఉత్సవాలు





**కోదాడ జులై 9 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు బుధవారం నాడు ప్రారంభమైనాయి అని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ మాట్లాడుతూ దేవాలయంలో గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, షిరిడి సాయి మూలమంత్ర హెూమం తో పాటు ప్రత్యేక పూజలు అర్చకులు సాయి శర్మ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, ఏదులపురం శ్రీనివాసరావు, శరబయ్య, పూర్ణయ్య, సుందర్ రావు, ముంద్రా రమేష్, నలపాటి ఆదినారాయణ, విశ్వేశ్వరరావు, సుధాకర్, రామారావు, ఈదర వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలి

**– టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు**



**హనుమకొండ (సాక్ష్యం న్యూస్ ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ ర్యాలీ, ధర్నాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, నాయకులు బండి పర్వతాలు, ఎండి ఉస్మాన్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్‌లో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**నర్సంపేట జులై9 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణం యందు బుధవారం అంబేద్కర్ సెంటర్ కూడలియందు జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సీతక్క ఆరోగ్యంగా సుఖ సంతోషంగా ఉండాలని ప్రజాసేవకు అంకితమై సేవ చేయాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం లక్ష్మణ్, వాసం కుమారస్వామి ఈసం మధుసూదన్ మెరుగు శ్రీనివాస్ లక్ష్మీనారాయణ చుంచా లక్ష్మీనారాయణ హైమ ఇర్ప పుల్లమ్మ పోడెం రాణి మల్లెల రజిత చాట్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ సంపూర్ణ మద్దతు

**– జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ – కార్యదర్శి బొట్ల స్వామిదాస్**





**వరంగల్ జులై9 ( సాక్ష్యం న్యూస్ ) :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరఫున వరంగల్ చౌరస్తాలో సిఐటియు, ఏఐటీయూసీ, ఆశ, అంగన్వాడి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా వరంగల్ జిల్లాశాఖ తరఫున వారికి సంఘీభావం తెలియజేస్తూ వారికి సంపూర్ణం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలకు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నల్ల చట్టాలను నాలుగు కార్మిక కోడ్లను రద్దు పరచాలని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులు సామాన్య ప్రజల కోసం ప్రజా సంక్షేమ సౌకర్యాలు అమలుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని అందులో భాగంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి బొట్ల స్వామిదాస్ ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్ జాయింట్ కార్యదర్శి భావండ్ల పెల్లి కిరణ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి సాదిక్ పాషా కార్మిక నాయకులు ఎండీ బషీర్,ఆరూరి కుమార్ రత్నమాల ఆశ అంగన్వాడి మున్సిపల్ కార్మిక శాఖ తదితర సంఘాల నాయకులు జర్నలిస్టు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## త్రినిటీ విద్యాసంస్థల్లో ఘనంగా రెడ్ డే కార్యక్రమం







**చౌటుప్పల్ జులై 09 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థలలో బుధవారం (రెడ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాస్తమయం సమయంలో ఉండే ఎర్రని సూర్యుణ్ణి పరిచయం చేస్తూ ఆ రంగులో ఉండే కుజగ్రహం )( మార్స్ )విశిష్టతను పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ బుజ్జిని మంజుల విద్యార్థులకు వివరించారు. ఎరుపు రంగులో ఉండే ఆపిల్, డ్రాగన్, రెడ్ చెర్రీ, దానిమ్మ, టమాటో, క్యాప్సికం, రెడ్ మిర్చి వల్ల ఆరోగ్యానికి కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ప్రతి ప్రాణిలో రక్తం ఎరుపుగా ఉంటుందని, ప్రైమరీ రంగులలో ఎరుపును మన కళ్ళు తొందరగా గుర్తుపడతాయని ఎరుపు రంగు విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులను ధరించి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రీనిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు ,సమన్వయకర్తలు పి అనూష, చందన, జ్యోతి, ప్రీతి, లక్ష్మీ ప్రియ, నీరజ, శివాని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



**సికింద్రాబాద్, సాక్ష్యం జులై 9..** మల్లాపూర్, వీఎన్ఆర్ గార్డెన్ లో ఉప్పల్ సర్కిల్ కి చెందిన 320 కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి చిల్కానగర్ డివిజన్ కి సంబంధించిన 33 మంది లబ్ధిదారులకు సుమారు 33 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది, ప్రతి ఒక్క లబ్ధిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తాసిల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , పన్నాల దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 9....** దేశవ్యాప్త కార్మికుల సర్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో కార్మిక సమ్మెలో జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ పాల్గొని మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4లేబర్ కోడ్లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు కార్మిక సంఘాలన్నీటిని కూడా కలుపుకొని దేశంలో ఉన్న 28 29 రాష్ట్రాలలో అన్ని రంగాలలో సంఘటిత అసంఘటిత రంగాలలో అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సమాన పనికి సమాన వేతనం సమాన హక్కుల సమస్యలపై పెద్ద ఎత్తున కార్మికులందరినీ కూడా ఏకం చేసి ఐకమత్యంగా అందరం కలిసి బాగస్వాములమై ముందడుగు వేసి సమ్మెలో పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. నాచారం ఐడిఏ ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో ఉన్న జీవీకే కంపెనీ, షాహి ఎక్స్పోర్ట్స్ కంపెనీ, ఇలా కొన్ని కార్పొరేట్ కంపెనీలలో బందును పాటించకుండా కార్మికుల సోదరీ సోదరులతో పని చేయించుకుండడం దారుణమన్నారు. సర్వత్రిక సమ్మె రోజు కూడా కొన్ని కంపెనీల యజమానులు సహకరించకుండా సపోర్ట్ చేయకుండా కార్మికుల అభివృద్ధి కోసం హక్కుల కోసం పెట్టిన దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు సహకరిచకుండా బందురోజు కూడా కార్మికుల శ్రమ దోచుకోవడం ఇది ఎంతవరకు సమంజసం మనీ చెప్పి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాలు చేస్తూ నాచారంలో పలు కంపెనీలు బంద్ చేపించడం జరిగిందన్నారు. ఈ దేశంలో కార్మికుల హక్కుల కోసం వాళ్ళ అభివృద్ధి కోసం స్వేచ్ఛా స్వతంత్రాల కోసం ఇంకా ఎన్ని ఉద్యమాలైనా చేస్తామని చెప్పి దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వైఖరిపై మీయొక్క ఆలోచనలు మార్చుకోవాలని చెప్పి వారి అభివృద్ధికి సహకరించాలని కార్మికులను ఆర్థికంగా బలపరచాలని చెప్పి హెచ్చరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం జరిగింది.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన శ్రామిక వర్గానికి అభినందనలు

**– ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**వరంగల్ జులై9 (సాక్ష్యం న్యూస్ ) :** వినాశనకర దోపిడీ విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మిక కర్షక ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ విధానాలకు చరమగీతం పాడి శ్రామికులకు అనుకూలంగా పాలన కొనసాగించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం అయిన సందర్భంగా స్థానిక ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహజ సంపదను, ఆర్థిక వ్యవస్థను, మానవ శ్రమను పెట్టుబడుదారులకు కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా విధానాల రూపకల్పన చేస్తూ అందుకు అనుకూలంగా చట్టాలను రూపొందించి ఊడిగం చేస్తున్నదని మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు రాజకీయాల కతీతంగా ఉధృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర చట్టాన్ని రూపొందించాలని కార్మికులకు పాత చట్టాలను పునరుద్ధరించి కనీస వేతనం అమలు 26వేల రూపాయలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 గంటల పని దినం పెంపును ఉపసంహరించుకొని ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు ఎగ్గని మల్లికార్జున్ నలివెల రవి రాయినేని ఐలయ్య జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్‌తో కలిసి బోనాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 9....** బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బుధవారం నాయకులతో కలిసి బోనాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 9....** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ఎస్వీ నగర్, బాబా నగర్ (నాచారం) లో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్లను వేయిస్తున్నామని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో అన్ని డివిజన్లను సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధిని చేపడుతున్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్, బీఆర్ఎస్ నేతలు వాసు గౌడ్, కుంటి కృష్ణ, శ్రీశైలం, సనాల రవి చారి, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

### పీఎంజియువసేన ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథులుగా తాజా మాజీ జెడ్పీటిసి పబ్బా మహేష్ గుప్తా






**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట గ్రామపంచాయతీ తాజ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి .అందులో భాగంగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

### కొంతన్ పల్లిలోని గంగపుత్ర కాలనీలో నీటి సమస్యను తీర్చిన పిఎసిఎస్ చైర్మన్.!

చింతల వెంకట్ రామ్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి లోని గంగపుత్ర కాలనీలో నీటి సమస్య ఉన్నదని గ్రామస్తులు మరియు గంగపుత్ర కాలనీ సభ్యులు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధులతో 40,000 వేల సింగిల్ ఫేస్ మోటర్, మరియు కేబుల్ విరాళంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, పెంట ముత్యాలు, పెద్దపల్లి రాములు, పెంట సత్తి, జోగులు గౌడ్, పెద్దపల్లి అంజయ్య, రాయల్లీ సత్యనారాయణ, నాగేష్, మరియు కొంతన్ పల్లి గ్రామ పెద్దలు చింతల వెంకటరామిరెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### దుర్భాషలతో దూసిస్తూ వ్యక్తిపై దాడి

నిందితుడి పై స్థానిక ఠాణాలో పిర్యాదు

**సాక్ష్యం న్యూస్ జులై 09 దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక మండలంలోని పంతులు తండా వేములపల్లికి చెందిన బానోతు సోమల(55) తండ్రి చంద్రు అకారణంగా దుర్భాషలతో దూషిస్తూ తమపై దాడి చేశాడని కేసు నమోదు జరిగింది. స్థానిక ఎస్సై పి రాజు తెలిపిన వివరాల ప్రకారంగా పంతులు తండా వేములపల్లికి చెందిన బానోతు చంద్రం (70) తండ్రి లక్ష్మణ్ అనే వ్యక్తి బుధవారము తన వ్యవసాయ భూమినందు కాలువలో మట్టి తీసి పక్కన వేస్తుండగా అదే గ్రామానికి చెందిన బానోతు సోమల (55) తండ్రి చంద్రు అనే అతను చంద్రం పని చేస్తున్న ప్రదేశానికి వచ్చి ఎందుకురా నా కాలువలో మట్టి తీస్తున్నావని నానా దుర్భాషలతో దూషిస్తూ పక్కనే ఉన్న పారతో చంద్రం మూతిపై కొట్టగా గాయమైందని చంద్రం యొక్క అల్లుడు ప్రత్యక్షంగా ఉండి ఆపే ప్రయత్నం చేయగా అతనిపై కూడా దుర్భాషలతో తిడుతూ దాడి చేశాడని భానోత్ చంద్రం ఇచ్చిన దరఖాస్తు అనుసరించి కేసు నమోదు చేశామని అదేవిధంగా కేసు విచారణలో ఉన్నదని ఎస్సై పి రాజు తెలిపారు.

### విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పరకజాల తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి భానోత్ అనిల్ కుమార్ ప్రస్తుతం పాఠశాల లోని విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రహరీగా గ్రీన్ మ్యాట్ ను సైతము బహుకరణ చేసి వారి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బానోత్ వినోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్. హఫీజర్, సహెూపాధ్యాయురాలు గీతా దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశాంత్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఉపాధ్యాయ బృందం సత్కరించడం జరిగింది.

### బీసీ సంక్షేమ సంఘం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష నియామకం

బాధ్యతల స్వీకరించిన మా అన్నయ్యకి

హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 9జులై** బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ గారు ఈరోజు %ఃఫవ% 9/7/2025 రోజున మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుల నియమించి సాప.రవి గారిని సన్మానించి నియామక పత్రం అందజేశారు. సాప.రవి గారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థలు మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బీసీల ఐక్యతకు పోరాడతానని చెప్పారు. ప్రతి బీసీ నాయకులకు కార్యకర్తలకు ప్రతిక్షణం అందుబాటులో ఉండి ఎల్లవేళల సేవ చేసుకుంటారని బీసీ ఐక్యతకు పోరాడుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో బెంద. రమేష్, బి సి మహిళ జిల్లా అధ్యక్షురాలు పడిగె స్వరూప, అనిల్ కుమార్,మోహన్ చారి తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

### ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పథకం

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 9 జులై** బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాలులో తెలంగాణా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం నందు మిగిలిపోయిన సీట్స్ కొరకు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై లాటరీ ప్రక్రియను నిర్వహించి 1వ, తరగతి నందు 03 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు 5వ, తరగతి నందు 03 మంది విద్యార్థిని విద్యార్థులు మొత్తం 06 సీట్స్ లకు లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ఉచిత ఓపి అడ్మిషన్

**బాల్కొండ ఆర్ సి జులై 9 ( సాక్ష్యం న్యూస్)** నిజామాబాద్ జిల్లా భీమగల్ మండలంలో అశ్విని రెడ్డి హాస్పిటల్ లో ఉచిత ఓపి ల్యాబ్ లలో డిస్కౌంట్ ఇస్తున్న పథకాన్ని తీసుకొచ్చిన అశ్విని రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం వారిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది... జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పథకం ప్రైవేటు ఉపాధ్యాయులకు చాలా ఎంతో ఉపయోగకరమైన పథకమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తపస్ పూర్వ అధ్యక్షులు గంగాధర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన యోధుడు బిక్షపతి

– సంస్మరణ సభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 (సాక్ష్యం న్యూస్)** నమ్మిన సిద్ధాంతం కోసం గ్రామంలో కడవరకు పోరాడిన యోధుడు అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి అన్నారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు జి నాగయ్య ,జి రాములు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుడుగట్టిన భూస్వాములున్న ఈ ప్రాంతంలో కూలి భూమి కోసం పోరాటాల నిర్వహిస్తూ అనేక దాడులను నిర్బంధాలను ఎదిరించిన నాయకుడు బిక్షపతి అన్నారు. మండలంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేసిన మహాను బావులు ఆదర్శ కమ్యూనిస్టు లింగంపల్లి బిక్షపతి అన్నారు. ఆయన చనిపోయినంక కూడా కమ్యూనిస్టు ఆశయాన్ని నిలబెట్టాలని ఉద్దేశంతో తన పార్థీవ దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం రాబోయే తరానికి మార్గదర్శకంగా అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచాడని నాగయ్య తెలిపారు. ఆయన ఆశయాలను ఎల్లంపేటలో నిలబెట్టడానికి పాత తరం నాయకత్వం ప్రజా ఉద్యమాలకు రావాలని ఆయన కోరారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే నిలబడిన వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతేగాక ఈరోజు పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే ప్రజా ఉద్యమాలను మరింతగా తీవ్రతరం చేయాలని ఆయన కోరారు.

– ఎల్లంపేటలో బిక్షపతి లేని లోటు తీర్చాలి..

– జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం బలంగా ఉండేదన్నారు. ఎల్లంపేటలో బిక్షపతి సిపిఐ(ఎం) పార్టీకి ఎనలేని కృషి చేశారని, ఆయన అందించిన స్ఫూర్తితో వారి కుమారుడు లింగంపల్లి దయానంద్ ఇప్పటికి జన విజ్ఞాన వేదిక లో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తున్నారు. ఏ రాజకీయ పార్టీకి లేని ప్రతిష్ట బిక్షపతి సంపాదించి పెట్టారని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో పాతతరం నాయకత్వం ఆయన ఆశయాలను నిలబెట్టాలని శ్రీనివాస్ కోరారు. ఇవాళ రాజకీయ పార్టీల పరిస్థితులు చూస్తే చాలా ఘోరంగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఇవాళ ఈ పార్టీలో ఉంటారు తెల్లారేసరికి ఇంకే పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకుందన్నారు. బూర్జువ భూస్వామ్య పార్టీల విధానాలు ప్రజలు విసిగి పోయారని. నేడు నడుస్తున్న పెట్టుబడిదారు సమాజంలో ఆకలి దరిద్రం, నిరుద్యోగం పెరిగిపోతుంటే పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రానున్న తరానికి యువతరం నాయకత్వం వహించాలి. పాలకులు చేస్తున్న దోపిడీ విధానాన్ని అరికట్టాలంటే కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న విధానాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో యువతరం కమ్యూనిస్టు పార్టీల వైపు రావాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ యువతరానికి పిలుపునిచ్చారు. అనంతరం బిక్షపతి సహచరులు కళాకారులు కళా ప్రదర్శనలు చేశారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సూర్యపు సోమయ్య, మండల కార్యదర్శి,

# మరిపెడలో సార్వత్రిక సమ్మె నిరసన ర్యాలీ సక్సెస్..!

– ఖమ్మం – వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోక – కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలి..! – వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 (సాక్ష్యం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరసన గా కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా అలవాల వీరయ్య మాట్లాడుతూ కార్మిక సంఘాలు అనేక ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకులు, కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలతో కార్మికులకు భంగం కలిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మరొకసారి పునరాలోచన చేసుకొని 4 కార్మిక కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

– భారీ కార్మిక ప్రదర్శన జాతీయ రహదారిపై రాస్తారోక..

సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియుసి , ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ దావఖాన నుండి ప్రారంభమైన ప్రదర్శన కార్గిల్ సెంటర్, రాజీవ్ గాంధీ సెంటర్, శాంతి థియేటర్ గుండా బస్టాండ్ వద్దకు చేరుకుంది. ఇక్కడ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై సుమారు గంట సేపు రాస్తారోక నిర్వహించారు. కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు దుండి వీరన్న, మారగాని బాలకృష్ణ బాజాల రాజన్నలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బికెఎంఎస్ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మారగాని బాలకృష్ణ, ఏఐటియుసి జిల్లా నాయకులు అబ్దుల్ రషీద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ ఉపేంద్ర, కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్న లచ్చయ్య వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండ గాని మధుసూదన్, బాజాల రాజన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు బోడపట్ల రాజశేఖర్, టి యు సి ఐ జిల్లా నాయకులు సత్యం, సిఐటియు నాయకులు సందిపాటి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదగిరి ముత్తయ్య బిక్షం వెంకన్న సైదులు, ఏఐటియుసి నాయకులు రామారావు, నారాయణ, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు అలవాల యాదగిరి, యాకూబ్, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల

### నైట్ వాచ్ మెన్ పోస్టుకు దరఖాస్తులు


– జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్




**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ) 9 జులై** బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని యు.ఆర్.ఎస్ లో చూపబడిన ఖాళీలో కాంట్రాక్ట్ పద్ధతిలో నైట్ వాచ్ మెన్ గా పనిచేయుటకు అర్హులైన ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థుల నుండి, దరఖాస్తులు కోరనైనదని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు తగు సూచన చేస్తూ అభ్యర్థులు తేది. 09-07-2025 నుండి తేది. 12- 07-2025 సాయంత్రం 5.00 గం.,లోగా దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది. అభ్యర్థులు మెదక్ జిల్లా నివాసులై ఉండాలన్నారు, మెదక్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉద్యోగం నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేస్తూ అర్హతలు 5'6" ఎత్తు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై ఏదైనా సెక్యూరిటీ సంస్థచే శిక్షణ పొంది ఉండాలి. ఎంపిక విధానం అనుభవం మరియు మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నైట్ వాచ్ మెన్ ఉద్యోగానికి వేతనం సంబంధించిన వివరాలు తెలియజేస్తూ,9750/- స్థిరవేతనం ఇవ్వబడును అన్నారు.

### విద్యా పర్యవేక్షణను బలోపేతం చేయడానికి నాణ్యమైన గుణాత్మక విద్య

– సంబంధిత ఎంఈఓలకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పొరవ: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 9 జులై** బుధవారం మెదక్ నైట్ కళాశాలలో ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు మెరుగైన సంబంధిత ఎంఈఓ లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఎఫ్ ఎల్ ఎన్ మానిటరింగ్ సమావేశం, ఉపాధ్యాయుల పని సర్దుబాటు అవగాహన సదస్సుకు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు.ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు లేబర్ కోర్టులకు వ్యతిరేకంగా

కనీస వేతనం 26000 ఇవ్వాలని భీంగల్ పట్టణంలో కార్మికుల భారీ ర్యాలీ




**బాల్కొండ ఆర్ సి జులై 9 సాక్ష్యం న్యూస్** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భీమ్గల్ పట్టణంలో ఆయా రంగాల కార్మికులు స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంట అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలని, మీ నవేతనం 26,000 ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంతకుముందు ఎండిఓ కార్యాలయం వద్ద జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చే పనిలో భాగంగా కార్మిక చట్టాలను సవరించి పోరాడి సాధించుకున్నటువంటి కుదించి హక్కులను కుదించి నాలుగు కోడ్లుగా మార్చిందని దీనివల్ల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చట్టాల్లో సవరణలు తేవటం సంక్షేమ పథకాల అమలులో కోతలు విధించడం, పని గంటల పెంపును నిర్ణయించటం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అని దీని మూలంగా కార్మిక పెట్టుబడిదారుల మరింత ఆస్తుల సంపాదించుకోవటానికి అవకాశం కల్పించారని ఆయన విమర్శించారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పడుతూ ఎనిమిది గంటల పనిని 10 గంటలకు పెంచుతూ 282 జిఓ ని తీసుకురావటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని అర్థం చేస్తుందని ఆయన అన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు పియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచి కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు పత్తాసు పలుకుతున్నారని నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐఎఫ్టియు నాయకులు అల్తాఫ్ మాట్లాడుతూ సంఘటిత పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించబడతాయని తెలిపారు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే దేవగంగు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు తన విధానాలను మార్చుకొని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంషాద్దీన్ అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, యమునా, ప్రమీల, చంద్రకళ, భాగ్యలక్ష్మి మున్సిపల్ యూనియన్ నాయకులు, మహేందర్, పోషన్న , గంగవ్వ, బీడీ యూనియన్ నాయకులు అశోక్, లక్ష్మణ్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్

**రెండో స్థానంలో జో రూట్**
**గిల్ ఆల్‌టైమ్ బెస్ట్ ర్యాంక్**
**807 రేటింగ్స్‌తో ఆరో స్థానం**
**టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్**
**ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల**

భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్



2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్ లోకి దూసుకెళ్లాడు. రూట్‌ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు.
భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.



# ఇది జస్ట్ హనీమూన్ పీరియడ్

**రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది**
**ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుంది**
**భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఇంగ్లాండ్ సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ స్టార్టింగ్ జర్నీ అదిరిపోయింది. రెండు మ్యాచ్‌ల్లో, నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 2 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెప్టెన్సీ స్కిల్స్‌తో కూడా ఇంప్రెస్ చేశాడు. కానీ, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఓ వార్నింగ్ ఇచ్చాడు. గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, కానీ అసలైన సవాళ్లు ముందున్నాయని చెప్పాడు. తన 53వ బర్త్‌డే (జులై 8) సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ.. గిల్ పెర్ఫార్మెన్స్‌ను దాదా మెచ్చుకున్నాడు. కానీ కెప్టెన్‌గా అతడికి అసలైన పరీక్షలు ఇంకా మొదలు కాలేదన్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న రెండు మ్యాచ్‌ల్లోనే గిల్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో చెలరేగాడు. ఇప్పటికే మూడు సెంచరీలు (ఒక డబుల్ సెంచరీతో కలిపి) బాది, 146.25 యావరేజ్‌తో 585 రన్స్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు లో అతను కొట్టిన 269, 161 పరుగుల స్కోర్లు.. భారత్ 336 రన్స్ భారీ తేడాతో గెలవడానికి, సిరీస్‌ను 1-1తో సమం చేయడానికి కీలకంగా మారాయి. ఈ దెబ్బతో, ఒక టెస్ట్ మ్యాచ్‌లో హయ్యెస్ట్ రన్స్ చేసిన ఇండియన్ బ్యాటర్‌గా గిల్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో నెలకొల్పిన 602 రన్స్ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు కేవలం 18 పరుగులే కావాలి. గిల్ ఫామ్ చూసి, లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్‌తో పోలుస్తున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్ 1936-37 యాషెస్ సిరీస్‌లో కెప్టెన్‌గా 810 రన్స్ చేశాడు. సిరీస్‌లో ఇంకా మూడు టెస్టులు మిగిలున్నాయి. 88 ఏళ్ల నాటి ఆ రికార్డును బ్రేక్ చేయాలంటే గిల్ ఇంకో 225 రన్స్ చేయాలి. ఇలాంటి ఫీట్స్ చాలా రేర్, కానీ ఇంతటి ప్రెజర్‌లో ఇదే ఫామ్ కొనసాగించడం ఈజీ కాదని గంగూలీ గుర్తుచేశాడు. గిల్ ఫామ్‌ను మెచ్చుకున్న గంగూలీ, ఈ జర్నీ ఎప్పుడూ ఇంత స్మూత్‌గా ఉండదని చెప్పాడు. "కెప్టెన్‌గా ఇది తనకు హనీమూన్ పీరియడ్ లాంటిది. కానీ, రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది" అన్నాడు. అంచనాలు పెరిగేకొద్దీ ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుందని గంగూలీ అభిప్రాయపడ్డాడు. భారత క్రికెట్‌లో టాలెంట్‌కు అస్సలు లోటు ఉండదని గంగూలీ అన్నాడు. ఒకరి తర్వాత మరొకరు ఎప్పుడూ ముందుకొస్తారని చెప్పాడు. "గావస్కర్, కపిల్, సచిన్, ద్రవిడ్, కుంబ్లే లాంటి లెజెండ్స్ తర్వాత మనకు కోహ్లీ వచ్చాడు. ఇప్పుడు గిల్, జైస్వాల్, ఆకాశ్ దీప్, ముఖేశ్, సిరాజ్ ఉన్నారు. ప్రతి జనరేషన్‌లో ఇలాంటి హీరోలు ఉంటారు" అని గంగూలీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, కోహ్లీ, అశ్విన్ వంటి సీనియర్ల ప్లేస్‌ను కొత్త కుర్రాళ్లు ఎంతో కాన్ఫిడెన్స్‌తో రీప్లేస్ చేస్తున్నారని మెచ్చుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారీగా గెలిచినంత మాత్రాన రిలాక్స్ అవ్వొద్దని గంగూలీ వార్నింగ్ ఇచ్చాడు. "ఇంకా సిరీస్ 1-1తోనే ఉంది. మరో మూడు మ్యాచ్‌లు ఆడాలి. లార్డ్స్‌లో టీమిండియా ఫ్రెష్‌గా స్టార్ట్ చేయాలి" అని అన్నాడు. కన్సిస్టెంట్‌గా ఆడటమే అసలు ఛాలెంజ్ అని, ఒక్క గేమ్‌తో సిరీస్ గెలవలేమని, ప్రతీ టెస్టు కొత్త ప్రెజర్‌ను తెస్తుందని గుర్తుచేశాడు. ఫ్యూచర్‌లో టీమిండియా హెడ్ కోచ్ అవుతారా అని అడిగితే, గంగూలీ వ్యూహాత్మకంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ ఆలోచన ఉందని చెబుతూనే.. "ఎవరైనా ఏదైనా కోరుకోవచ్చు, కానీ రియాలిటీ వేరు. చూద్దాం. దీని గురించి అప్పుడే మాట్లాడలేం" అని ముగించాడు.

# మూడో టెస్ట్‌కు మార్పుతో బరిలోకి ఇంగ్లండ్!

## జోష్ టంగ్ స్థానంలో బరిలోకి జోఫ్రా ఆర్చర్

ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో రెండో టెస్ట్ ఓడిన ఇంగ్లండ్.. మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. గురువారం నుంచి లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో టెస్ట్‌లో టీమిండియాతో అమీతుమీ తేల్చుకోనుంది. విజయంతో ఈ సిరీస్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఘోర పరాజయం చవిచూసింది. ఈ సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దాంతో లార్డ్స్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టెస్ట్‌లో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. ఈ క్రమంలోనే తమ తుది జట్టు ఒకే ఒక మార్పు చేసింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తుది జట్టులోకి వస్తున్నట్లు ప్రకటించింది. జోష్ టంగ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ బరిలోకి దిగుతాడని పేర్కొంది. గస్ అట్కిన్సన్ రీఎంట్రీ ఇస్తాడని ప్రచారం జరిగినా.. అందులో వాస్తవం లేదని విషయం స్పష్టమైంది. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. సుమారు నాలుగేళ్ల తర్వాత జోఫ్రా ఆర్చర్ టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను 2021 ఫిబ్రవరిలో అహ్మదాబాద్ వేదికగా భారత్‌తో ఆడాడు. ఆ తర్వాత వరుస గాయాలతో సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమయ్యాడు. జోఫ్రా ఆర్చర్ రాకతో ఇంగ్లండ్ పేస్ బలం పెరగనుంది. తొలి రెండు టెస్ట్‌ల తరహాలోనే మ్యాచ్‌కు 24 గంటల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించడం గమనార్హం.

**ఇంగ్లండ్ తుది జట్టు:**
జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జెమీ స్మిత్(కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్.




# అప్పు చెల్లించమంటే కేసు పెట్టింది

## లైంగిక ఆరోపణలపై యష్ దయాళ్ వివరణ

తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) పేసర్ యష్ దయాళ్ ఖండించాడు. ఈ ఆరోపణలన్నీ అసత్యమని




తెలిపాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచయమైన సదరు యువతి తన దగ్గర లక్షల్లో అప్పు తీసుకుందని, తిరిగి చెల్లించమంటే అసత్య ఆరోపణలతో కేసు పెట్టిందన్నాడు. తన ఐఫోన్‌తో పాటు ల్యాప్ కూడా దొంగలించిందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులకు యష్ దయాళ్ ఫిర్యాదు చేశాడు. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. శారీరకంగా, మానసికంగా తనను వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. గత ఐదేళ్లుగా తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చే సరికి ముఖం చాటేసాడని తెలిపింది. ఇతర అమ్మాయిలతో కూడా యష్ దయాళ్ సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించింది. యష్ దయాళ్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డ్స్ వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. రిలేషన్‌లో ఉన్న సమయంలో డబ్బులు తీసుకున్నట్లు కూడా పేర్కొంది. ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, దాంతోనే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సదరు యువతి ఫిర్యాదుపై స్పందించిన సీఎంవో.. పూర్తి విచారణ జరిపి జూలై 21లోపు నివేదికను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద యష్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. అయితే సదరు యువతే తనకు భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వాలని యష్ దయాల్ పోలీసులను ఆశ్రయించాడు. తన ఐఫోన్, ల్యాప్ టాప్ దొంగలించిందని ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. '2021లో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆ అమ్మాయి పరిచయమైంది. అప్పట్నుంచి ఇద్దరం మాట్లాడుకుంటున్నా. ఈ క్రమంలో నా నుంచి తన కుటుంబ సభ్యుల చికిత్స పేరుతో రూ. లక్షల సొమ్మును అప్పుగా తీసుకుంది. తిరిగి చెల్లిస్తానని చెప్పినా ఇప్పటి వరకు ఇవ్వలేదు. షాపింగ్ కోసమూ నా దగ్గర అప్పు చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలన్నీ నా దగ్గర ఉన్నాయి. ఆమెతో పాటు ఆమె కుటుంబానికి చెందిన ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నా. మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానం ఉంది.'అని యష్ దయాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సదరు యువతి పెట్టిన కేసును లీగల్‌గా ఎదుర్కొంటానని చెప్పాడు.

# హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ అరెస్ట్

## ఫ్రాంచైజీని బెదిరించారని ఆరోపణలు..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావును తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వివాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రావుతో పాటు హెచ్‌సీఏకు చెందిన ఆరుగురు సభ్యులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని జగన్‌మోహన్ రావు బెదిరించారనే విజిలెన్స్ సిఫార్స్ మేరకు సీఐడీ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వ్యవహారంలో ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ లేఖ రాయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వం.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌పై వచ్చిన అభియోగాలు వాస్తవమేనని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక నేపథ్యంలో తెలంగాణ సీఐడీ చర్యలు చేపట్టింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏకు కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతీ ఏడాది కాంప్లిమెంటరీ పాసుల కింద ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏకు 10 శాతం టికెట్లు ఇస్తోంది. అయితే మరో 20 శాతం టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు దిగాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆరోపించింది. 10 శాతం టికెట్లు తనకు వ్యక్తిగతంగా ఇవ్వాలని జగన్‌మోహన్ రావు డిమాండ్ చేసాడని, ఇబ్బందులకు గురి చేశాడని హెచ్‌సీఏకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ లేఖ లీక్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ కార్పొరేట్ బాక్స్‌కు తాళాలు కూడా వేయించారని, ఈ ఘటన తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఇలా చేస్తే హైదరాబాద్ విడిపోతామని ఆ లేఖలో సన్‌రైజర్స్ హెచ్చరించింది.



# గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్'అని నవ్వులు పూయించాడు. ప్రస్తుతం కోహ్లీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటకు ముందు ఆకస్మాత్తుగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని ప్రకటించడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. కోహ్లీ లేని లోటును గిల్ తన బ్యాటింగ్‌తో భర్తీ చేశాడు. దాంతో తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్నందుకుంది. తాజాగా టీమిండియా మాజీ ఆల్‌రౌండర్




యువరాజ్ ఫౌండేషన్ యూవీకెన్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి విరాట్ కోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అతనితో పాటు ఈ కార్యక్రమానికి క్రిస్ గేల్, ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఆటగాళ్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, దిగ్గజ ఆటగాళ్లు రవి శాస్త్రి, సచిన్ టెండూల్కర్, కెవిన్ పీటర్సన్, బ్రియన్ లారా, ఆశిష్ నెహ్రాలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోస్ట్ గౌరవ్ కపూర్.. విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. మైదానంలో విరాట్ కోహ్లీని ప్రతీ ఒక్కరు మిస్సవుతున్నారని, రిటైర్మెంట్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు. అందుకు కోహ్లీ సరదా వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు. 'రెండు రోజుల క్రితమే నా గడ్డానికి కలర్ వేసుకున్నాను. ఇంకేం ఆడమంటావ్. ప్రతీ నాలుగు రోజులకు ఒకసారి గెడ్డానికి రంగు వేసుకోవాల్సి వచ్చిందంటే.. ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం' అని నవ్వుతూ బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ.. రవి శాస్త్రికి ధన్యావాదాలు తెలిపాడు. తన టెస్ట్ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనే లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను సాధించిన ఘనతలను అందుకునేవాడిని కాదన్నాడు.'నిజాయితీగా చెప్పాలంటే.. రవి శాస్త్రి లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో నేను అందుకున్న ఘనతలు ఏవి సాధ్యమయ్యేవి కావు. మా ఇద్దరి మధ్య ఉన్న క్లారిటీని కనుగోవడం చాలా కష్టం. క్రికెటర్లు తమ కెరీర్‌లో ఎదగడానికి ఇలాంటి మద్దతు చాలా ముఖ్యం. నా కోసం ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో విమర్శలు ఎదుర్కొన్నాడు. నా క్రికెట్ ప్రయాణంలో రవి శాస్త్రి కీలకమైన వ్యక్తి. ఆయన పట్ల నాకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుంది.'అని కోహ్లీ స్పష్టం చేశాడు. కెరీర్ ఆరంభంలో యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్‌లతో తనకు మంచి సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నాడు. 'మైదానం బయట, లోపల సీనియర్ ఆటగాళ్లతో నాకు మంచి రిలేషన్ ఉండేది. బెంగళూరులో జరిగిన నార్త్ జోన్ టోర్నీలో తొలిసారి నేను యువరాజ్ సింగ్‌ను కలిసాను. నేను భారత తరఫున ఆడటం ప్రారంభించినప్పుడు భజ్జు పా, జహీర్ ఖాన్ నాకు అండగా నిలిచారు. ఆటగాడిగా ఎదిగేందుకు సాయపడ్డారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నన్ను బాగా చూసుకున్నారు. మైదానం బయట కూడా చాలా సరదాగా ఉండేవారు. లైఫ్ స్టైల్ గురించి అవగాహన కల్పించారు. వారితో ఉన్న బంధాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను.

# 'మోతెవరి లవ్ స్టోరీ' టైటిల్ చాలా కొత్తగా ఉంది.. ఈ సిరీస్ పెద్ద విజయాన్ని సాధించాలి.. ఆనంద్ దేవరకొండ

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన ZEE5లో ఓ అచ్చమైన, స్వచ్ఛమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన సిరీస్ రాబోతోంది. 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ప్రేమ, హాస్యం వంటి ప్రధాన అంశాలతో ఈ సిరీస్‌ను సహజంగా రూపొందించారు. అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా రాబోతోన్న ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ అందరినీ ఆకట్టుకునేలా ఉండబోతోంది. విలేజ్ షో మూవీస్ ఆధ్వర్యంలో తీసిన ఈ సిరీస్‌లో అనేక ట్విస్టులు ఉండబోతోన్నాయి. ఒక పెళ్లి చుట్టూ జరిగే డ్రామా అందరినీ ఈ సిరీస్‌లో ఆకట్టు జూలై 9న ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారి కంగా ఆవిష్కరించారు. లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్థి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం..




ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. 'నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. 'మోతెవరి లవ్ స్టోరీ' అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి' అని అన్నారు.

జీ5 బిజినెస్ హెడ్ అనురాధ గూడూర్ మాట్లాడుతూ ..'కరోనా టైంలో మిడిల్ క్లాస్ మెలోడీస్ సినిమా చూసి ఆశ్చర్యపోయాను. ఆ చిత్రం నాకు చాలా ఇష్టం. వెంటనే ఆ మూవీ రైట్స్‌ను మేం కొనేశాం. ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీతో సంగీత్ శోభన్‌కు స్టార్డం వచ్చింది. ఇప్పుడు ఈ సిరీస్‌తో అనిల్ గీలాకు స్టార్డం వస్తుంది. మై విలేజ్ షో టీంతో అసోసియేట్ అవ్వడం, మధుర శ్రీధర్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. గ్రామీణ రొమాంటిక్-కామెడీగా తెరకెక్కిన ఈ సిరీస్ అందరినీ మెప్పిస్తుంది' అని అన్నారు.

జీ5 కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ మాట్లాడుతూ .. 'మా ఈవెంట్‌కు వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మట్టిలో మాణిక్యం అనే దానికి మై విలేజ్ టీం ఉదాహరణ. అనిల్‌ను ఇంత వరకు యూట్యూబ్ స్టార్‌గా చూశాం. ఇప్పుడు హీరోగా అందరినీ ఈ సిరీస్‌తో ఆకట్టుకోబోతోన్నారు. తెలంగాణ యాసతో వచ్చే వెబ్ సిరీస్ ఇదే. మనల్ని కరీంనగర్, నిజామాబాద్‌కు తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. ప్రేమ, హాస్యంతో పాటు కొన్ని ట్విస్టులు కూడా ఉంటాయి. ఇంత తక్కువ బడ్జెట్‌లో మధుర శ్రీధర్ గారు అద్భుతంగా నిర్మించారు. మోతేవారీ సిరీస్‌కు ఇక ఫ్రాంచైజీలు వస్తూనే ఉంటాయ'ని అన్నారు.

జీ5 వైస్ ప్రెసిడెంట్ జయంత్ మాట్లాడుతూ .. 'మధుర శ్రీధర్ గారితో ఒక మీటింగ్‌కే ఈ ప్రాజెక్ట్ సెట్ అయింది. అనిల్, శివ కృష్ణ చెప్పిన కథ చాలా నచ్చింది. మన గ్రామీణ మూలాల్ని టచ్ చేస్తూ సిరీస్‌ను తెరకెక్కించాం. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

అనిల్ జీలా మాట్లాడుతూ ..'మా 'మై విలేజ్ షో' టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. అనురాధ మేడం ఎప్పుడూ మా వెన్నంటే ఉండి సపోర్ట్ చేశారు. ఆమె ఇచ్చిన ధైర్యం వల్లే ఈ సిరీస్ ఇక్కడి వరకు వచ్చింది. మేం ఈ ప్రయాణంలో చాలా కష్టాల్ని ఎదుర్కొంటూనే ఎంతో నేర్చుకున్నాం. చివరకు ఓ అద్భుతమైన సిరీస్ ఆడియెన్స్‌కు అందివ్వబోతోన్నాం. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

శివ కృష్ణ మాట్లాడుతూ .. 'నాకు జీ5 సంస్థ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. అనురాధ మేడం, జయంత్ అన్న ఎంతో అండగా నిలిచారు. మా కోసం ఆనంద్ అన్న రావడం ఆనందంగా ఉంది. మేం ప్రొడక్షన్ సైడ్ రావడం ఇదే మొదటి సారి. మాకు మధుర శ్రీధర్ గారు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. మమ్మల్ని అంత నమ్మిన శ్రీధర్ అన్నకి థాంక్స్. మై విలేజ్ షో ఫౌండర్ శ్రీరామ్ శ్రీకాంత్‌కి థాంక్స్. ఇదంతా కూడా టీం వర్క్ వల్లే సాధ్యమైంది. మా హీర్ అనిల్ మరింత ఎత్తుకు ఎదగాలి. వర్షిణి చాలా అద్భుతంగా నటించారు. మేం అంతా ఎక్కడెక్కడి వాళ్లమో ఇలా కలిశాం. టీం సహకారంతోనే ఇలాంటి సిరీస్ తీయగలిగాం. చరణ్ అన్న తన సంగీతంతో ప్రాణం పోశారు. గంగన్న లిరిక్స్ బాగున్నాయి. సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ .. 'మా ఈవెంట్‌కు వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మై విలేజ్ షోలో హై క్వాలిటీ కంటెంట్ చేయాలని చాలా ప్రయత్నించాం. అలా యూట్యూబ్‌లో కొన్ని షార్ట్ ఫిల్మ్‌లు తీశాం. ఇక సిరీస్‌లు, సినిమాలు చేయాలని అనుకున్నాం. మీకు నచ్చినట్టుగా తీయండి అని జీ5, మధుర శ్రీధర్ గారు అవకాశం ఇచ్చారు. ఇది మా మొదటి ప్రయత్నం. అనిల్ జీలా ఈ సిరీస్‌కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా పని చేశాడు. చరణ్ అన్న పాటలు బాగుంటాయి. శ్రీకాంత్ అన్న కెమెరా వర్క్ కూడా బాగుంటుంది. టీం అంతా కష్టపడి ఈ సిరీస్‌ను నిర్మించాం. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

వర్షిణి రెడ్డి మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన ఆనంద్ గారికి థాంక్స్. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన అందరికీ థాంక్స్. సిరీస్ చాలా కొత్తగా ఉంటుంది. అందరినీ ఆకట్టుకుంటుంది. జీ5లో మా సిరీస్ రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

గంగవ్వ మాట్లాడుతూ .. 'మా అనిల్, శివ, శ్రీకాంత్ చాలా కష్టపడ్డారు. అందరూ ఈ సిరీస్‌ను చూసి సక్సెస్ చేయండి. జీ5లో ఈ సిరీస్ రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ .. 'నేను అనిల్‌కి ఓ మూవీ చేద్దామని ఇన్ స్టాలో మెసేజ్ పెట్టాను. మనోడ్ని హీరో చేయాలని చాలా ప్రయత్నించాను. ఆ టైంలో ఈ స్క్రిప్ట్‌ని అనిల్, శివ కృష్ణ తీసుకు వచ్చారు. జీ5తో కలిసి ఈ సిరీస్‌ను చేయడం ఆనందంగా ఉంది. నమ్మకంతో, నిజాయితీతో సిరీస్ చేస్తే ఎలా ఉంటుందో 'మోతేవారి లవ్ స్టోరీ' అలా ఉంటుంది. తెలంగాణ మూలాల్లోంచి తీసిన మొదటి సిరీస్ ఇదే. హీరో, హీరోయిన్, డైరెక్టర్, కెమెరామెన్, చరణ్ అర్జున్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. మా కోసం వచ్చిన ఆనంద్ దేవరకొండకు థాంక్స్. ఆగస్ట్ 8న మా సిరీస్ రాబోతోంది. మా సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ .. "మోతేవారి లవ్ స్టోరీ' సిరీస్ అద్భుతంగా ఉండబోతోంది. ప్రతీ ఒక్క ప్రేక్షకుడ్ని ఆకట్టుకునేలా సిరీస్ ఉంటుంది. మై విలేజ్ టీం కింది స్థాయి నుంచి ప్రజల్లోంచి వచ్చింది. అందుకే నేను ఈ టీంతో పని చేశాను. జీ5తో విమానం మూవీకి నేను పని చేశాను. ఇప్పుడు ఈ సిరీస్‌కు పని చేశాను.ఈ సిరీస్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన ఆనంద్‌కు థాంక్స్. ఈ సిరీస్ ప్రతీ ఒక్కరి హృదయాల్ని తాకేలా ఉంటుంది' అని అన్నారు.

## మన దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ ఒక పార్ట్ టైమ్ పాఠశాల కావాలన్నదే మలయాళ చిత్రం "సూత్రవాక్యం" సారాంశం

"జీనీవెర్స్" ద్వారా ప్రపంచవ్యాప్తంగా 11న మలయాళం వెర్షన్ విడుదల!!
తెలుగులో ఈనెలాఖరుకు!!

మలయాళ సినిమాలకు దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని గౌరవం, ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. కంటెంట్ బేస్డ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న మలయాళం నుంచి వస్తున్న మరో హార్ట్ టచ్చింగ్ మూవీ "సూత్రవాక్యం". ఈనెల 11న మలయాళ వెర్షన్ ప్రపంచవ్యాప్తంగా "జీనీవెర్స్ మోషన్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్" ద్వారా విడుదలవుతోంది. ఇదే సంస్థ "సూత్రవాక్యం" పేరుతోనే తెలుగులోనూ విడుదల చేస్తోంది!!

"పోలీస్ స్టేషన్స్ కు నేరాలు చేసినవాళ్ళు, సదరు నేరాలకు బలైన బాధితులు మాత్రమే ఎందుకు వెళ్ళాలి? ఖాళీ సమయాల్లో పోలీసు సిబ్బంది... పిల్లలకు పాఠాలు ఎందుకు చెప్పకూడదు? పోలీసుల్ని చూసి



భయపడే సంస్కృతి ఇంకా ఎందుకు కొనసాగాలనే ఒక గొప్ప విప్లవాత్మకమైన ఆలోచనకు.. పుష్కలమైన వినోదం జోడించి రూపొందిన "సూత్రవాక్యం" భారతీయ చలన చిత్ర చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. ఇంత గొప్ప కంటెంట్ కలిగిన "సూత్రవాక్యం" చిత్రాన్ని నిర్మించే అవకాశం రావడం పట్ల చాలా గర్వపడుతున్నాం" అంటున్నారు "సినిమా బండి" ఫేమ్ కాండ్రేగుల లావణ్యాదేవి - కాండ్రేగుల శ్రీకాంత్!!

యూజియాన్ జాస్ చిరమ్మల్ అనే ప్రతిభాశాలిని దర్శకుడిగా పరిచయం చేస్తూ సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై కాండ్రేగుల లావణ్యాదేవి సమర్పణలో... కాండ్రేగుల శ్రీకాంత్ నిర్మించిన ఈ చిత్రంలో... షైన్ టామ్ చాకో, విన్సీ ఆలోషియస్, దీపక్ పరంబోర్, మీనాక్షి మాధవి, దివ్య ఎం. నాయర్ ముఖ్య తారాగణం. నిర్మాత శ్రీకాంత్ కాండ్రేగుల కూడా ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర పోషించడం విశేషం. భారతీయ సినిమాను సరికొత్త పుంతలు తొక్కించే ఈ వినూత్న కథా చిత్రానికి రెజిన్ ఎస్.బాబు స్క్రీన్ ప్లే సమకూర్చగా శ్రీరామ్ చంద్రశేఖరన్ సినిమాటోగ్రఫీ, జీన్ పి.జాన్సన్ సంగీతం, నితిన్ కె.టి.ఆర్ ఎడిటింగ్ చేశారు!!

కోవిడ్ సమయంలో కేరళలో విదుర పోలీస్ స్టేషన్ లో... యువతలో ధైర్యాన్ని నింపి, వారి కలలు, ఆశయాలు పునరుత్తేజం అయ్యేందుకు చేపట్టిన కౌన్సిలింగ్ కార్యక్రమాల స్ఫూర్తితో "సూత్రవాక్యం" తెరకెక్కడం గమనార్హం. భారతదేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 14 దేశాల్లో "సూత్రవాక్యం" విడుదల కానుంది!!


## బ్యాడాస్ - తెలుగు సినిమాలో సాహసోపేతమైన మార్పుకు శ్రీకారం

సంచలన కలయికలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రం 'బ్యాడాస్'
సిద్ధు జొన్నలగడ్డతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ హ్యాట్రిక్ చిత్రం 'బ్యాడాస్'

'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.

సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు.

టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని



సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.

నిర్మాతలు టైటిల్ తో కూడిన అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు. "If middle finger was a man" అనే బోల్డ్ స్టేట్మెంట్ తో ఇప్పటికే ఈ చిత్ర పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈరోజుల్లో సినిమాకి సంబంధించిన మొదటి కంటెంట్ తోనే ప్రేక్షకులను ఆకర్షించడం అంత సులభమైన విషయం కాదు. కానీ, 'బ్యాడాస్' చిత్ర బృందం మొదటి ప్రయత్నంలోనే అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటు, ప్రశంసలు అందుకుంటోంది.

బలమైన కథ, భారీ బడ్జెట్ తో రూపొందుతోన్న 'బ్యాడాస్' చిత్రం పరిమితులను అధిగమించి సంచలన విజయం సాధిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. ఈ చిత్రం 2026లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎమోషనల్ డ్రామాలలో ఒకటిగా సిద్ధమవుతోంది.

'బ్యాడాస్' చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డతో 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి ఘన విజయాల తర్వాత వారి నిర్మాణంలో వస్తున్న ముచ్చటగా మూడో చిత్రమిది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

**చిత్రం: బ్యాడాస్**
**తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ**
**రచన: రవికాంత్ పేరెపు, సిద్ధు జొన్నలగడ్డ**
**దర్శకత్వం: రవికాంత్ పేరెపు**
**నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య**
**బ్యానర్స్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్**
**సమర్పణ: శ్రీకర స్టూడియోస్**
**పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్**

## తెలుగులోనూ రాణించాలన్నదే తన ధ్యేయమంటున్న కన్నడ భామ రూపాలి ఎస్.డి

ఐశ్వర్యారాయ్, శిల్పా శెట్టి మొదలుకుని... అనుష్క శెట్టి, పూజా హెగ్డే, రష్మిక మందన్న వరకు- ప్రస్తుతం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కన్నడ భామల హవా నడుస్తోంది. ఆ జాబితాలో తన పేరు కూడా చేర్చుకోవాలని తహతహలాడుతోంది తెలుగు మూలాలు కలిగిన కన్నడ భామ రూపాలి ఎస్.డి. నాట్యంలో మంచి ప్రావీణ్యురాలైన ఈ అమ్మడు... అభినయంలోనూ శిక్షణ పొంది, మోడలింగ్ ద్వారా దర్శకనిర్మాతల దృష్టిని విశేషంగా ఆకర్షించింది!!



కన్నడలో "గంగి గౌరి, తారకేశ్వర్" చిత్రాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ... "కోరా" అనే చిత్రంలో డేరింగ్ పోలీస్ ఆఫీసర్ గా యాక్ట్ చేసి, మంచి మార్కులు కొట్టేసింది. ఈ చిత్రం తెలుగులో అదే పేరుతో త్వరలో విడుదల కానుంది!!

ఈ భామ అభినయ సామర్థ్యం తెలుగునాట కూడా పాకడంతో... "భైరవి" అనే సూపర్ హిట్ సీరియల్ లో ప్రతినాయకి పాత్ర వెతుక్కుంటూ వచ్చింది. మాతృభాష తెలుగు కావడంతో కన్నడలాగే తెలుగు కూడా అనర్గళంగా మాట్లాడే రూపాలి... తెలుగు సినిమాల్లో నటించి తన సత్తా చాటుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. జిమ్నాస్టిక్స్ లోనూ సిద్ధహస్తురాలైన ఈ బ్యూటీ, పోరాట సన్నివేశాలు రక్తి కట్టించడంలో మహా నేర్పరి!!

## ఓ భామ అయ్యో రామ' చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధించాలి

### రాకింగ్ స్టార్ మంచు మనోజ్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మంచు మనోజ్ బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ " సుహాస్ నాకు సోదరుడు లాంటి వాడు. ఎప్పుడూ కలిసిన చిరునవ్వుతో పాజిటివ్‌గా ఉంటాడు. ఎటువంటి నేపథ్యం లేకుండా హీరోగా ఎదిగాడు. నేపో కిడ్స్ అయినా సినిమా పరిశ్రమలో కష్టపడాల్సిందే. కష్టపడితేనే విజయం. నేను ఈ విషయాన్ని ఓ నెపో కిడ్‌గా చెబుతున్నా. యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన సుహాస్ జర్నీ ఎంతో ఇన్‌స్పిరేషన్. తమిళంలో విజయ్‌సేతుపతిలా తెలుగులో సుహాస్ కూడా అలాంటి స్టారే.. అన్ని తరహా సినిమాలను చేస్తాడు. ఇండస్ట్రీలో సక్సెస్ కావడం



కష్టమే. కాని కష్టపడితే సక్సెస్ సాధిస్తాం. ఈ సినిమా విజయం సాధించి నిర్మాతలకు, దర్శకుడికి బ్రేక్ నివ్వాలి. మంచి టీమ్‌తో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కావాలి' అన్నారు.

హీరో సుహాస్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. అందరూ ఈ సినిమా చూసిన తరువాత మాళవిక ప్రేమలో పడిపోతారు. అలీ, అనిత, పృథ్వీ లాంటి సీనియర్ ఆర్టిస్టులతో నటించడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రతి అబ్బాయి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్యలు ఇద్దరూ ఎంతో కీలకంగా ఉంటారు. ఈ పాత్రలకు సంబంధించిన ఎమోషన్స్ ఈ చిత్రంలో అందరి హృదయాలను హత్తుకుంటాయి. అందరి సపోర్ట్‌తో మంచి సినిమాలు చేస్తున్నారు. త్వరలో నా కెరీర్‌కు సంబంధించిన మరిన్ని బిగ్‌న్యూస్ తెలియజేస్తాను' అన్నారు.

నిర్మాత హరీష్ నల్లా మాట్లాడుతూ " స్నేహితుడు ప్రదీప్ సహకారంతో సుహాస్‌తో మా జర్నీ ప్రారంభమైంది. సుహాస్ కథ ఓకే చెప్పగానే సినిమా హిట్ అనుకున్నాను. మణికందన్ ఫోటోగ్రఫీ విజువల్స్ ఈ సినిమాలో ఎంతో రిచ్‌గా ఉంటాయి. బ్రహ్మ కడలి వేసిన సెట్స్ చూస్తుంటే నాకే ఆశ్చర్యమేసింది. ఇంత తక్కువ ఖర్చుతో ఇలాంటి సెట్స్ వేశాడా అనిపించింది. రథన్ సంగీతం ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. ఈ సినిమాకు మాటీమ్ మల్టీటాస్క్‌లు చేశారు. దర్శకుడు మంచి టీమ్‌ను సెట్ చేసుకున్నాడు. అందువల్లే ఈ రోజు మంచి అవుట్‌పుట్ వచ్చింది. రామ్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుంది. సినిమా చూశాను. కొత్త దర్శకుడిలా కాకుండా ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా చేశాడు.ఈ చిత్రంలో సుహాస్ పర్‌ఫార్మెన్స్ మరో రేంజ్‌లో ఉంటుంది' అన్నారు.

దర్శకుడు రామ్ గోధల మాట్లాడుతూ " నేను దర్శకుడిగా మారడానికి కారణం హీరో సుహాస్, ఆ తరువాత నిర్మాత హరీష్. వాళ్లిందరికి నా ధన్యవాదాలు. ఈ సినిమా తరువాత మా హీరోయిన్ స్టార్ హీరోయిన్‌గా మారిపోతుంది. ఆమె అభినయం ఈ చిత్రంలో అందరూ చూస్తారు. ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన హరీశ్ శంకర్, మారుతిల సహకారం మరువలేనిది. ఈ సినిమా లైఫ్ టైమ్ మెమరీ. ఈ సినిమా చేయడానికి కారణం సుహాస్. ఆయన కోసం ఎన్నో కథలు రాస్తాను. ఎన్నో సినిమాలు తీయలని ఉంది. స్వయం కృషితో ఎదిగిన హీరో సుహాస్‌కు తెలుగులోనే కాదు అన్ని భాషల్లోనూ మంచి పేరుంది. ఈ సినిమాలో సుహాస్ ఆల్‌రౌండర్ ప్రతిభ చూపాడు. ఓ మంచి సినిమాను సపోర్ట్ చేసిన అందరికి నా కృతజ్ఞతలు' అన్నారు.

కమెడియన్ అలీ మాట్లాడుతూ " సుహాస్‌కు మామయ్య పాత్రలో నటించాను. సుహాస్‌ను చూస్తుంటే ఓ కారణంతో మా అందరికి దూరమైన నా మేనల్లుడు గుర్తొచ్చాడు. ఈ సినిమాలో లవ్‌సీన్స్ ఎంతో ఎమోషనల్‌గా ఉంటాయి. ఈ సినిమా టీమ్ అంతా లవ్‌మ్యారేజే చేసుకున్నారు. మాళవిక సినిమాలో ఎంతో క్యూట్ గా ఉంది. ఈమెను చూస్తుంటే కెరీర్ మొదట్లో అనుష్కలా ఉంది. తప్పకుండా అనుష్కలా మంచి హీరోయిన్‌గా ఎదుగుతుంది. ఈ సినిమాలో నటించిన అందరికి ఆల్ దబెస్ట్' అన్నారు. ఈ సమావేశంలో చిత్రలహరి బ్యానర్ అధినేత, ఈ చిత్రంకో ప్రొడ్యూసర్ ప్రదీప్ తాళ్ళపు రెడ్డి, హీరోయిన్ మాళవిక, నటుడు శ్రీనాథ్, దర్శకుడు విజయ్ కనకమేడల, రామ్ జగదీష్, సంజనా రెడ్డి, సంగీత దర్శకుడు రథన్, రచయిత బీవీఎస్ రవి, మరో రచయిత డార్లింగ్ స్వామి, నటులు మెయిన్, సాత్విక్, కెమెరామెన్ మణికందన్, గీత రచయితలు రామ్ గోసాల, శ్రీ హర్ష ఈమని తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756